ఏపీ సెట్ నిర్వహించిన తర్వాత అధ్యాపక నియామకాలు చేపట్టాలి: ఏఐవైఎఫ్

విశాలాంధ్ర-కడప రూరల్ : ఏపీ సెట్ నిర్వహించిన తర్వాత విశ్వవిద్యాలయాలు ట్రిబుల్ఐటీ అధ్యాపక ఉద్యోగాల నియామకాలు చేపట్టాలనీ అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా కార్యదర్శి వి.గంగా సురేష్ కోరారు. శుక్రవారం రా రా గ్రంధాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో నాణ్యమైన ఉన్నత శాస్త్ర సాంకేతిక విద్య అందించేందుకు, విద్యా ప్రమాణాలు పెంచి పరిశోధనలలో మంచి ఫలితాలు అందించేందుకు రాష్ట్రంలోని వివిధ విశ్వవిద్యాలయాలలో 2635 అసిస్టెంట్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లుతో పాటు ట్రిబుల్ ఐటీలో 660 లెక్చరర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకం చేపట్టేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వీటి నియామక పక్రియ మొత్తం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా చేపట్టనుంది. ఈ ఉద్యోగాలకు విద్యా అర్హత పోస్ట్ గ్రాడ్యుయేట్‌తో పాటు పీహెచ్డీ లేదా యూజీసీ నెట్ ,సిఎస్ఐఆర్ నెట్, ఏపీ సెట్‌లను అర్హతగా ఉన్నది అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి వారు ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబుల్ టెస్ట్ నోటిఫికేషన్ 2021లో ఇచ్చింది రెండు సంవత్స రాలు కావస్తున్న ఇంతవరకు ఇవ్వలేదు. యూజీసీ నెట్ సిఎస్ఐఆర్ నెట్ ప్రతి సంవత్సరం నోటిఫికేషన్ ఇస్తూ ఉన్నారు. కానీ ఏపీఎస్ఈటీ ప్రతి సంవత్సరం క్రమంగా నోటిఫికేషన్ ఇవ్వలేదు. ఈ రెండు సంవత్సరాల కాలంలో అనేకమంది పోస్ట్ గ్రాడ్యుయేట్ పూర్తి చేసుకున్నారు ఏపీ సెట్ నిర్వహించకపోవడం వలన వీరు నష్టపోవాల్సి వస్తుంది. కావున ఏపీ సెట్ 2023 నోటిఫికేషన్ ఇచ్చి పరీక్ష నిర్వహించిన తరువాత విశ్వవిద్యాలయాల మరియు ట్రిబుల్ ఐటీ అధ్యాపక ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ నగర సమన్వయకర్త ఎస్ కే మైనుద్దిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.శివ నాగేంద్ర, సంజయ్, నాగార్జున పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

విశాలాంధ్ర -కడప : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన ఆ హామీ ని తు.చ. తప్పకుండా నెరవేర్చి 2014 జూన్ 2వ తేదీ నాటికి 5 సం' సర్వీస్ పూర్తిచేసి ఉండాలి అని కమిటీ ఇచ్చిన నిబంధనను సైతం తొలగించి ఉద్యోగులకు స్వాతంత్ర్య దినోత్సవ కానుక అందించిన ముఖ్యమంత్రికి హృదయ పూర్వక ధన్యా దములు. గత ప్రభుత్వము 2014 సం. ఎన్నికల మానిఫెస్టోలో అధికారము లో వచ్చిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తాము అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ ఊసే ఎత్తకుండా కేవలము కమిటీలతో కాలయాపన చేసి చివరికి ఇచ్చిన హామీని తుంగలో తొక్కడంమైనది. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన మాట ప్రకారం గత కేబినెట్ మీటింగ్ నందు 2014, జూన్ 2 నాటికి 5 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తీర్మానం చేయడం జరిగింది. తాజాగా ముఖ్యమంత్రి వీలైనంత ఎక్కువమందిని రెగ్యులర్ చేయాలనే ఉద్దేశ్యంతో ఏ సంఘం డిమాండ్ చేయకపోయినా స్వయంగా ముఖ్యమంత్రే 5 సంవత్సరాల నిబంధన తొలగించి 2014 జూన్, 2 ముందు నియమించబడి ఇప్పటివరకు కొనసాగుతున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరినీ రెగ్యులర్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దీనికి సంబంధించిన ఫైలుపై ముఖ్యమంత్రి స్వాతంత్ర్య దినోత్సవం రోజు సంతకం చేశారు. త్వరలోనే దీనికి సంబందించిన ఉత్తర్వులు వెలువడతాయి. ఈ సందర్భంగా వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలుపుతున్నాము.

రమేష్ నాయుడుకి డాక్టరేట్ ప్రదానం

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ పరిశోధకులు బండమీద రమేష్ నాయుడుకి విశ్వవిద్యాల యం డాక్టరేట్ ను ప్రకటించింది. రసాయన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా. కట్టా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో " డెవలప్మెంట్ ఆఫ్ సస్టైనబుల్ మెతడాలజీస్ టు ఆక్సెస్ ఇమైన్స్, హెటిరో సైక్లిక్స్, బైఅరైల్స్, కార్బోమేట్స్, అండ్ ఫ్యాటీ ఆసిడ్ ఎస్టర్స్" అనే అంశముపైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని రమేష్ నాయుడు విశ్వ విద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పించారు. వైవియు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకు నియమితులైన నిపుణుల బృందం, పరిశోధకుడు రమేష్ నాయుడు రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ ను వై.వి.యు పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. రమేష్ నాయుడు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు మరియు ఇతని పరిశోధనలు (24)ఇంటర్నేషనల్ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. రసాయన శాస్త్ర విభాగములో డాక్టరేట్ అందుకున్న రమేష్ నాయుడుని ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్, కుల సచీవులు ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆచార్యులు, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు, స్నేహితులు, బంధు మిత్రులు అభినందించారు.

పావని అభినందించిన సుబ్బరాయుడు

విశాలాంధ్ర - మైదుకూరు :ఏపీపీఎస్సీ గ్రూప్ వన్ రెండవ ర్యాంకు సాధించిన భూమిరెడ్డి గంగయ్య లక్ష్మీదేవి దంపతులకు భూమిరెడ్డి పావని మొదటి సంతానం రెండవ ర్యాంకు సాధించినందుకు భారతీయ జనతా పార్టీ మైదుకూరు నియోజకవర్గ కన్వీనర్ మాచనూర్ సుబ్బ రాయుడు జిల్లా కార్యదర్శి లక్ష్మీదేవి, మండల అధ్యక్షుడు రామ కృష్ణ కిషోర్ తదితరులు భూమిరెడ్డి పావని శాలువాతో సన్మానించారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత టిడిపి నాయకులకు లేదు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికా ర్జున్ రెడ్డి బంగారు లాంటి మనిషి మంచి మనసున్న మనిషి అని ఇలాం టి నాయకుడు మనకు రాజంపేట ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని ఇలాంటి ఎమ్మెల్యేను విమర్శించే అర్హత టీడీపీ నాయకులకు లేదని మండల వైకాపా సీనియర్ నాయకులు నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ దున్నూతల రఘురాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో స్థానిక ఎంపీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తూ ప్రజల మన్నను పొందినాడు.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునెడ్డి విమర్శించే స్థాయి టిడిపి నాయకులకు లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తిరిగి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం. ఈ కార్యక్రమంలో రాచగూడి పల్లి సీనియర్ నాయకులు గురుమోహన్ రాజు, సర్పంచ్ ప్రతినిధి మహబూబ్ బాషా, వినోద్ కుమార్ రెడ్డి,మంటపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల బాషా, కొత్త మాధవరం సర్పంచి పన్నీర్ చంద్ర పాల్గొన్నారు.

వేగనిరోధక చర్యతో యువకుడి దుర్మరణం

పోలీసుల నిర్వాకంపై ప్రజల ఆగ్రహం- డ్రమ్ముల తొలగింపునకు ఎస్పీకి వినతి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని ఎస్వీ ఫంక్షన్ హాలు వద్ద ప్రధాన రహదారిలో గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామానికి చెందిన పి.సుబ్బారెడ్డి (22) అనే యువకుడు మృతి చెందడం తీవ్ర చర్చకు దారితీసింది. ఎదురెదురుగా రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో సదరు యువకుడు మృతి చెందగా మరో యువకుడు కర్నూలులోని ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్న తీరు పోలీసుశాఖపై ఆగ్రహావేశాలకు కారణమైంది. కొన్ని రోజుల క్రితం స్థానిక పోలీసులు ప్రధానరహదారులపై వాహనాల వేగ నియంత్రణలో భాగంగా ఇసుకతో నింపిన డ్రమ్ములను ఉంచడం జరిగింది. ఇలా పట్టణానికి నలువైపులా ఏర్పాటు చేశారు. వాటి ఏర్పాటు నేపథ్యంలో భారీ వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారాయన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ ప్రాంతంలో వాహనాలు పూర్తిగా నిలిచి పోయి ఎదుటి వాహనాలు వెళ్లేందుకు ఇబ్బందికరంగా మారి కొంత సమయం పడుతోంది. ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొట్టే పరిస్థితులు నెలకొన్నాయి. గురువారం రాత్రి జరిగిన ఘటన కూడా ఇలాంటిదేనని స్థానికులు అంటున్నారు. వేగంగా ప్రయాణిస్తున్న ద్విచక్రవా హనాలు ఢీకొనడంతో వాటిపైప్రయాణిస్తున్న నలుగురు పూర్తిగా గాయాలపాలు కావడంతో పాటు పోట్లదుర్తి గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందడం జరిగింది. ఈ ఘటనతో పోలీసు శాఖపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వీరి అనాలోచిత చర్య ప్రాణనష్టం కలిగేలా చేసిందని పలువురు గుర్తుచేస్తున్నారు. వేగ నియంత్రణకు ప్రధాన రహదారులపై స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయాలే తప్ప రోడ్డుకు అడ్డంగా ఇసుక డ్రమ్ములు, గోడరాళ్లు, మట్టికుప్పలను ఏర్పాటు చేయడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. తక్షణం జిల్లా ఎస్పీ అన్బురాజన్ జోక్యం చేసుకొని ఇసుక డ్రమ్ముల తొలగింపుకు ఆదేశాలు జారీ చేయాలని ఈ ప్రాంతవాసులతో పాటు ముఖ్యంగా వాహనదారులు కోరుతున్నారు.

కమ్యునికేషన్‌పై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర- రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ విద్యార్థినీ విద్యార్థుల కోసం కమ్యూనికేషన్ , మరియు సాఫ్ట్ స్కిల్స్ అంశాల ప్రాముఖ్యత మరియు ఆవశ్య కతపై శుక్రవారం నాడు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య రిసోర్స్ పర్సన్‌గా కార్పొరేట్ ట్రైనర్ ప్రవీణ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి విద్యార్థి తన జీవిత గమ్యాన్ని నిర్దేశించుకోవాలని మరియు గమ్యాన్ని చేరడానికి అంకిత భావం ,కృషి ,పట్టుదల ధనాత్మక ఆలోచన, ఒత్తిడిని జయించడం మరియు మంచి నడవడికతో అడుగులు వేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు. కమ్యూనికేషన్ స్కిల్స్ పాత్ర ఉద్యోగ అన్వేషణలో కీలకమని, భావవ్యక్తీకరణ నైపుణ్య అభివృద్ధితో విషయాన్ని ఎదుటివారికి క్లుప్తంగా వివరణ ఇవ్వడం, ఆత్మన్యూనతా భావాన్ని తొలగించుకుని కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకుంటే విజయం మీ వెంటే ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి విద్యా సంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ సుధాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ వివిధ విభాగాల అధిపతులు ,అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'మానవత' ఆధ్వర్యంలో శాంతిర్యాలీ

విశాలాంధ్ర- యర్రగుంట్ల : ప్రశాంత వాతావర ణంలో మానవులు జీవించడం ద్వారా ప్రపంచ వ్యాప్తంగా శాంతి నెలకొం టుందని వక్తలు ఉద్ఘాటించారు. స్థానిక మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పురపాలిక పరిధిలో శాంతి ర్యాలీ కొనసాగింది. స్వచ్ఛంద సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 16వ తేదీ నుండి 22వ తేదీ వరకు శాంతి ర్యాలీ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సేవా సంస్థ చైర్మన్ రఘురామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని తొలుత జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల వద్ద స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు ఎమ్మెల్యేతో పాటు జిల్లా శాంతి ర్యాలీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, ఎర్రగుంట్ల జడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య శాంతికపోతాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ద్వారా కొనసాగుతున్న

విధ్వంసంతో పాటు మనదేశంలోని మణిపూర్ అమానవీయ ఘటనలు ప్రతి ఒక్కరినీ కలచివేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దాడులు, హింసలతో సాధించేది ఏమీ ఉండదని ఉద్బోధించారు. ర్యాలీలో విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా నాలుగు రోడ్ల కూడలి చేరుకొని మానవహారంగా ఏర్పడి శాంతిని కాంక్షిస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత ప్రతినిధులు మేడా రమేష్, జీరెడ్డి మల్లికార్జునరెడ్డి, జక్కు చెన్నకృష్ణారెడ్డి, రామగోవిందు రెడ్డి, తోటశ్రీనివాసులురెడ్డి, బాబుల్‌రెడ్డి, సాంబశివారెడ్డి, సానేపల్లె మధుసూదన్‌రెడ్డి, రమణారెడ్డి, లేబాక సుబ్బరాయుడు, రాచమల్లు రాజవర్ధన్‌రెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

ఎన్‌సిసి- బి సర్టిఫికెట్ సాధించిన విద్యార్థులు

విశాలాంధ్ర - కమలాపురం : నగరంలోని సి.ఎస్.ఎస్.ఆర్ అండ్ ఎస్.ఆర్. ఆర్.ఎమ్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో , కడప సుబేదార్ అశోక్ ఆంధ్ర బెటాలియన్ సంబంధిత అధికారి ఆధ్వర్యంలో సి ఎస్ ఎస్ ఆర్ అండ్ ఎస్ ఆర్ ఆర్ ఎమ్ డిగ్రీ కళాశాల ఎన్ సి సి క్యాడేట్స్ కి ఎన్ సి సి - బి సర్టిఫికెట్స్ కు అర్హత పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులందరినీ అభినందిస్తూ... సమ సమాజ నిర్మాణంలో మీరందరూ భాగస్వాములు కావాలని, అలాగే సామాజిక దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నా రు. కార్యక్రమం లో ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ ప్రదీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 30 విద్యార్థులకు 28 మంది విద్యార్థులు బి సర్టిఫికెట్స్ సాధించారని, అందులోనూ పది మంది విద్యార్థినులకు 9 మంది, 20 మంది విద్యార్థులకు 19 మంది బి సర్టిఫికెట్స్ సాధించారని, వారందరినీ సి సర్టిఫికెట్ సాధించాలని అన్నారు.

వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ మంచినీరు: ఎంపీపీ గాయత్రి

విశాలాంధ్ర-వేంపల్లె: వైసీపీ పాలనలో ప్రతి ఇంటికీ మంచినీరు అం దించడమే లక్ష్యమని ఎంపీపీ లక్ష్మిగాయత్రి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎస్సీ కాలనీలో మెగా కంపెనీ నూతనంగా నిర్మిస్తున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు పనులు చేపట్టేందుకు ఎంపిపి లక్ష్మి గాయత్రీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాటర్ కిడ్ కింద పార్నపల్లె నుండి తాగునీటిని అందించేందుకు ఎస్సీ కాలనీలో ఓవర్ హెడ్ ట్యాంకు పనులు చేపట్టుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే వేంపల్లె గ్రామంలోని ఆయా ప్రాంతాల్లో కూడ ఓవర్ హెడ్ ట్యాంకు పనులు పూర్తి కావడం జరిగిందని చెప్పారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలకు పార్నపల్లె నీటిని సరఫరా చేసేందుకు ట్యాంకులను నిర్మిస్తున్నట్లు చెప్పారు. వేంపల్లెలోని ఎస్సీ కాలనీ ప్రజలకు కూడా పార్నపల్లె నీటిని అందించేందుకు 2,50000 లీటర్ల కెపాసిటీ గల ఓవర్ హెడ్ ట్యాంకు పనులు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుబ్బారెడ్డి, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ జయరాం, మెగా కంపెనీ మేనేజర్ టి. సోమేశ్వరరావు, చీఫ్ జనరల్ మేనేజర్ బాలాజీ, విఆర్ఓ రామచంద్ర, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

20వ మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఈనెల 20వ తేదిన(రేపు) ఆదివారం రాజుపాళెం మండలంలోని కొర్రపాడు గ్రామంలో ఫ్రెండ్స్ బ్లడ్‌డోనార్స్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఫ్రెండ్స్ బ్లడ్‌డోనార్స్ ఫౌండేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఉమర్ తెలిపారు. ఈ సంధర్భంగా ఉమర్ మాట్లాడుతూ తలసేమియా ఒక జన్యు సంబంధమైన వ్యాధి అని, ఎముక మూలుగలో హిమోగ్లోబిన్ ఉండే ఎర్ర రక్తకణాలు ఉత్పత్తి నిలిచిపోవడాన్ని తలసేమియా వ్యాధి అంటారన్నారు. జన్మించే బిడ్డలో పాతిక శాతం మంది పుట్టుకతోనే వ్యాధిగ్రస్థులు అయ్యే అవకాశం ఉందని, సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ లెక్కల ప్రకారం ప్రపంచంలో 4.5శాతం మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతుంటు ఉంటారన్నారు. మన దేశంలో మూడు కోట్ల యాభైలక్షలకు పైగా తలసేమి యా బారిన పడ్డారని గణాంకాలు చెబుతున్నాయని అన్నారు. శరీరంలో ఎర్ర రక్తకణాల సంఖ్యను పెంచడానికి తలసేమియా చిన్నారులకు 15నుంచి 20రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కించాలని తెలిపారు. కావున తలసేమియా చిన్నారుల కోసం ఈ మెగా రక్తదాణ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు ఈ రక్తదాణ శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తం ఇచ్చి తలసేమియా చిన్నారులకు కాపాడాలని కోరారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అభినందనీయం

విశాలాంధ్ర-గాలివీడు: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందివ్వడం అంభినందనీయ మని వైస్ ఎంపిపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో అమీన్ డిజిటల్ ఎక్స్ రే సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యసేవలు పొందాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి పని లేకుండా నిత్యం పల్లెప్రజలకు అందుబాటులో వుండేలా ఎక్స్‌రే సెంటర్‌ను ప్రారంభిం చడం అభినందనీయమన్నారు. అంతేగాక సమాజ సేవా కార్యక్రమాల్లో కూడా ఎప్పుడూ ముందుండే అమీన్ మెడికల్స్ వారి సేవలను అభినందించా రు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆవుల నాగభూషణ రెడ్డి, ఎస్.ఖాదర్ మొహిద్దీన్ పాల్గొన్నారు.

రీ సర్వే పకడ్బందీగా చేయాలి

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న రీసర్వేని విలేజ్ రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు పకడ్బందీగా నిర్వ హించాలని స్పెషలాఫీసర్ సుబ్బారావు సూచించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సభా భవనంలో రీసర్వే పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో ఎలాంటి పొర పాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రీ సర్వే పురోగతిపై వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ప్లానింగ్ సెక్రటరీలకు సూచనలు మరియు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్, డిప్యూటీ ఇంజనీర్ మరియు మున్సిపల్ మేనేజర్ పాల్గొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ పోల శ్రీనివాస్ రెడ్డితో రీ సర్వే చర్చించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాలాంధ్ర-చెన్నూరు : విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని మండల పరిషత్ అధ్యక్షులు చీర్ల సురేష్ యాదవ్, మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్యలు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు ఆడుదాం ఆంధ్ర' సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నకుముఖ్య అతిథిగా హాజరైన టువంటి మండల స్పెషల్ ఆఫీసర్ వెంకట సుబ్బయ్య ఆడుదాం ఆంధ్ర' టోర్నమెంట్ కు సంబంధించి మండల స్థాయి కమిటిలను ఏర్పాటు చేసారు . ఆడుదాం ఆంధ్ర టోర్నమెంట్ నిర్వహించవలసిన విధానం గురించి వివరించారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ గారు ప్లేయర్స్ ను ఆన్లైన్ నందు నమోదు చేయవలసి ఉంటుందనీ, గ్రామ స్థాయిల్ ప్రతీ ఇంటికి ఈ సమాచారం చేరవేసి వీలైనంత ఎక్కువ మంది ప్లేయర్స్ నమోదు అగునట్లు చూడవలసి ఉంటుందని తెలియజేశారు. మండల తహశీల్దారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం నందు 5 రకాల గేమ్స్ ఉంటాయని తెలియజేశారు. అవి. ఖోఖో, కబడ్డి, బాడ్మింటన్, క్రికెట్ ప్రతీ గేమనందు పాల్గొనవలసిన ప్లేయర్స్ సంఖ్యను వివరించారు. ఈ సమావేశంనకు అధ్యక్షత వహించిన మండల అభివృద్ధి అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ 17 సం. నిండిన యువతి యువకులు ఈ టోర్నమెంట్లకు అర్హులనీ సచివాలయాల పరిధిలో ఈ టోర్నమెంట్ లు జరుగుతాయని, ఒక ప్లేయర్ 2 గేమ్స్ ఆడే అర్హత కల్గి ఉంటారని ఇది నాకేట్ గేమ్ అని ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 14 నుండి సెప్టెంబరు 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలియజేశారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు అందరూ ఈ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించి విజయవంతం చేయాలనీ తెలిపారు. మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ టోర్నమెంట్లలో పాల్గొనవ చ్చుననీ, పీడీలు మరియు స్పోర్ట్స్ కోటానందు ఉద్యోగం పొందిన వారు అనర్హులని తెలిపారు. ఈ టోర్నమెంట్ అక్టోబరు 2-8 వరకు సచివాలయ పరిధిలో, 9 నుండి 23 వరకు - మండల స్థాయిలో 24-29 వరకు నియోజక వర్గ స్థాయిలో అక్టోబరు 30 నుండి నవంబరు -03 వరకు జిల్లా స్థాయిలో జరుగునని మరియు కమిటిల బాధ్యతలను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అలీ ఖాన్, ఎంఈఓ గంగిరెడ్డి, ఎంఈఓ -2 సునీత, మండల స్థాయి అధికారులు, ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయాకు ఉపాధ్యాయులు, వీఆర్ఓలు,పంచాయతీ సెక్రటరిలు ,మెడికల్ ఆఫీసర్లు డిజిటల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు రోడ్డుపెంపు

విశాలాంధ్ర- ఒంటిమిట్ట : కడప-చెన్నై ప్రధాన రహదారిలోని కొన్ని మలుపుల వద్ద ప్రమాదా లు జరుగుతాయని గుర్తించిన జాతీయ రహదారి ఉన్నతాధి కారులు సిద్దవటం మండలంలోని చర్చి వద్ద, ఒంటిమిట్ట మండలంలోని కోదండరామాలయం నుంచి తూము బోర్డు వరకు 3కి.మీ. రోడ్డు వెడల్పు చేస్తున్నట్లు నేషనల్ హైవే ఏఈఈ దీపక్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన ఒంటిమిట్టలో రాముల దేవాలయం వద్ద నుంచి తూము బోర్డు వరకు వేస్తున్న తారురోడ్డును దగ్గరుండి పర్యవేక్షించి నాణ్యతా లోపం లేకుండా అక్కడే ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డును వెడల్పు చేస్తున్నామని ఇక్కడ ఇకపై ప్రమాదాలు చోటుచేసు కోవన్నారు. భవిష్యత్‌లో కూడా సుబ్బారావు బోర్డు హరిత వద్ద నీటి నిల్వ లేకుండా త్వరలో కల్వర్టులను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. గతంలో హరిత హోటల్ వద్ద కల్వర్టు ఉండేదని 2000 సంవత్సరంలో కెఎంసి వారు వేసినపుడు ఆ కల్వర్టును పూడ్చడంతో హరిత హోటల్ వద్ద నీరు నిలిచిపోవడం తో వాహన చోదకులకు అంతరాయం ఇబ్బంది, బట్టలపై నీరు పడడం జరిగేవని వాహనదారులు అంటున్నారని ఏఈఈకి తెలిపారు. ఏఈఈ దీన్ని దృష్టిలో పెట్టుకొని ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇక్కడ కల్వర్టు ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ పోతిరెడ్డి రామిరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం రాఘవరాజు పురం హరిజనవాడలో 5 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు భూమి పూజ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశలవారీగా అన్ని ప్రాంతాలలో సిమెంట్ రోడ్లు చేపడతామన్నా రు. రాష్టంలో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ అభివృద్ధి పనులలో వెనుకంజ వేయమన్నారు. ఎపి టూరిజం డైరెక్టర్ వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, సర్పంచ్ ఆర్ వి రమణ, రాజంపేట డివిజన్ ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు తుమ్మల సురేష్ ,మాజీ ఎంపిటిసి నిమ్మకాయల మోహన్ రెడ్డి,చిన్నయ్య, భాస్కర్, యువ నాయకులు దామర్ల గణేష్ స్థానిక వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు సిమెంట్ రోడ్డు భూమి పూజలో పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన తప్పనిసరి

విశాలాంధ్ర - రాజంపేట: బాలికలు చదువుతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలని డాక్టర్ అశ్విన్ కుమార్ సూచించారు. శుక్రవారం రాజంపేట గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల యందు బాలికలకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు కౌమార దశలో వచ్చే శరీరా మరియు బుద్ధి ఆలోచనలపై తీసుకో వాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు నాన్ కమ్యునికేషన్ డిసిజ్ లపై, అనిమియ పై అవగాహన, కౌమార దశలో కలిగే శరీర మరియు బుద్ధి ఆలోచనలపై వచ్చే మార్పులు, తీసుకోవలసిన జాగ్రత్తలు, చదువుపై ఏకాగ్రతను కల్గి ఉండటం వంటి విషయాలపై చక్కటి అవగాహనను కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బలాం, హెడ్ మాస్టర్ రవికుమార్, దేవేంద్ర, కౌన్సిలర్ ఎన్ రాజశేఖర్, కల్పన, ప్రవీణ, ఆశా వర్కర్ విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నూతన బైక్ షోరూంను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కమలాపురం : నగర పంచాయతీ పరిధిలో ని కె. అప్పాయిపల్లి సమీ పంలో నూతనం గా ఇ బైక్ షోరూం ప్రారంభోత్సవ కార్య క్రమానికి కమలా పురం ఎమ్మెల్యే పి రవి రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన ఈ బైక్ షోరూం ప్రారంభోత్సవంలో భాగంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. స్టేట్ ఇండస్ట్రియల్ అడ్వైజర్ రాజోలు వీరారెడ్డి ఈ బైక్ షోరూం సీఈవో వి. రామక్రిష్ణారెడ్డి. ఆధ్వర్యంలో ఏర్పాట్లు నిర్వహించగా అనంతరం ప్రత్యేక పూజల నూతన ఎలక్ట్రిక్ వాహనాలను రిబ్బన్ కత్తిరించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి రవి రెడ్డి నూతన ఇ బైక్ ను స్టార్ట్ చేసి స్వయానా నడిపిన బైక్ యాజమాన్యానికి అంతా మంచి జరగాల ని దేవుని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో అర్టికల్చర్ సలహాదారు ప్రసాద్ రెడ్డి. వి. వేణుగోపాల్ రెడ్డి. మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి. జడ్పిటిసి సుమిత్ర రాజశేఖర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ సి పుల్లారెడ్డి డిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రాజుపాలెం సుబ్బారెడ్డి. నగర వైస్ చైర్మన్ మారుజోళ్ళ శ్రీనివాసరెడ్డి. మహమ్మద్ సాధిక్. ఉప ఎంపీపీ కేశవరెడ్డి ఆర్వీఎన్నార్ (గుప్తదారుడు) పైడేల లక్ష్మినారాయణ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగమ్మగుడిలో చోరీ

విశాలాంధ్ర-పులివెందుల: లింగాల మండలం అంబకపల్లె గ్రామ శివార్లలో వెలసిన గంగమ్మ గుడిలో చోరీ జరిగింది. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆలయంలోని ప్రవేశించి దొంగతనానికి పాల్పడ్డారు. ఆలయంలో హుండీని బయటకు ఎత్తుకెళ్లి పగులగొట్టి అందులోని నగదును దొంగలు ఎత్తుకెళ్లారు. హుండీలో సుమారు రూ.3లక్షల దాకా నగదు ఉంటుందని గ్రామస్థులు అంచనా వేశారు. ఆలయానికి సంబంధించిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసి అందులోని హార్డ్‌డిస్క్‌ను ఆలయం సమీపంలోని కుంటలో పడవేశారు. కాగా గత ఏడాది ఆగస్టు నెలలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు హుండీని లెక్కించలేదు. దీంతో రూ.3లక్షలకు పైనే ఉండవచ్చని గ్రామస్థులు చెబుతున్నారు. ఈ చోరీ సంఘటన తెలుసుకున్న పులివెందుల రూరల్ సీఐ బాలమద్దిలేటి అమ్మవారి ఆలయాన్ని పరిశీలించారు. కుంటలో పడవేసిన సీసీ కెమెరాలకు సంబంధించిన పరికరాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. క్లూస్‌టీమ్ ఆధారంగా దొంగలను పట్టుకుంటామని సీఐ ఈ సందర్భంగా వెల్లడించారు.

విశాలాంధ్ర
వైఎస్ఆర్ కడప జిల్లా



భూమి రెడ్డి పావనిని సన్మానించిన పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు పట్టణానికి చెందిన భూమిరెడ్డి గంగయ్య లక్ష్మీదేవి దంపతుల కుమార్తె రైతు బిడ్డ కుమారి భూమి రెడ్డి పావని గ్రూప్ -1 లో రాష్ట్రంలో రెండవ ర్యాంకు సాధించి డిప్యూటీ కలెక్టర్ గా ఎంపికై ఇటు తల్లిదండ్రులకు, అటు జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టడం ఆనందదాయకమని మైదుకూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి టిటిడి మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. అనంతరం భూమి రెడ్డి పావని శాలువతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాక మాజీ కార్యదర్శి రెద్యం వెంకటసుబ్బారెడ్డి, తెదేపా సీనియర్ నేత,కేసి కెనాల్ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ రెద్యం చంద్రశేఖర్ రెడ్డి లు హర్షం వ్యక్తం చేశారు. మైదుకూరు పట్టణంలోని వారి స్వగృహంలో శ్రావణ శుక్రవారం పర్వదినం పురస్కరించుకుని కుమారి భూమిరెడ్డి పావనిని పట్టు శాలువాతో, పూలమాలతో రెద్యం సోదరులు ఘనంగా సన్మానించారు. తిరుమల లడ్డును పావనికి అందజేశారు.

శ్రావణ మాసోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
నేడు తొలి శ్రావణ శనివారం

విశాలాంధ్ర-పులివెందుల: చక్రాయపేట మండలం గండి క్షేత్రంలో నిర్వహించే శ్రావణ మాసోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఈవో అలవలపాటి ముకుందరెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 17 నుంచి శ్రావణమాసం ప్రారంభమైందన్నారు. ఈ దఫా నాలుగు శనివారాల పాటు వీరాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. ఎన్ఎస్ఎస్ వంటి వాలంటీర్ల సేవలను కూడా సద్వినియోగం చేసుకుంటామన్నారు. స్నానఘట్టాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. కాగా మూడు, నాలుగు వారాలల్లో ఏటా మాదిరిగానే ఈ దఫా కూడా భక్తులు విశేష సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉందన్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు కూడా సహకరించాలని ఆయన కోరారు. భక్తులు విశేష సంఖ్యలో వీరాంజనేయస్వామి వారిని దర్శించుకుని దైవానుగ్రహం పొందాలని ఆయన కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కడప : స్థానిక ఎర్రముక్కపల్లి లోని జార్జి రెడ్డి వీధిలో ఏర్పాటుచేసిన ప్రైమ్ ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరం ప్రముఖ మెడికల్ క్రిటికల్ కేర్ విభాగం మరియు షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ బి ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైమ్ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం డా ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా పేషెంట్స్ ఉచితంగా షుగర్, థైరాయిడ్ మరియు బిఎండి , పిఎఫ్‌టి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ బి. ప్రతాప్ వీరికి తగిన మందులు మరియు ఆరోగ్య సలహాలు ఇచ్చారు.

టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికలోని ఆరవ సచివాలయం పరిధిలో గల లబ్దిదారులకు టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. సచివాలయ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జైబున్నిసా, 11, 13 వార్డుల కౌన్సిలర్లు పెన్నా రశీద్, కోకోకోలా గౌస్ పాల్గొని గృహ లబ్దిదారులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా వైసీపీ ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని ఇందులో భాగంగానే పట్టాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.

వివాహ వేడుకల్లో సాయినాథ్ శర్మ

విశాలాంధ్ర - కమలాపురం : మండల పరిధిలోని పెద్దచెప్పలి గ్రామ వాస్తవ్యులైన పెయ్యల లవయ్య, ఆహ్వానం మేరకు తెలుగుదేశం మాజీ కార్యదర్శి సాయినాథ్ శర్మ చెప్పలమ్మ పుత్రుడు రామాంజనేయుల వివాహానికి హాజరై నవ వధూవ రులను ఆశీర్వదించారు. అంతకుముందే వివాహ వేడుకలకు హాజరైన గ్రామస్తులు పలువురు కార్యకర్తలతో ఆయన మాట్లాడారు.

మారిషస్ ప్రభుత్వ పురస్కారానికి ఎమ్మెల్సీ ఎంపిక కావడంపై హర్షం

విశాలాంధ్ర- సిద్ధవటం : విద్యా రంగానికి, వేలాది మంది విద్యార్థుల బంగారు భవితకు బాట వేసిన కడపలోని సాయిబాబా విద్యా సంస్థల చైర్మన్ మరియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎంవి రామచంద్రారెడ్డి మారిషస్ ప్రభుత్వం అందించే పురస్కారానికి ఎంపిక కావడం పట్ల డ్రాయింగ్, క్రాఫ్ట్, పి ఈటీ పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్ల అసోషి యేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ హాజిమలంగ్, కార్యదర్శి యోహాన్, కోశాధికారి బద్వేల్ చిన్నవెంకటయ్య హర్షం వ్యక్తం చేశారు. సిద్ధవటం శుక్రవారం వారు మాట్లాడుతూ మారిషస్ ప్రభుత్వ విద్యాశాఖ సహకారంతో ఇంటలిజెన్స్ మైండ్ ట్రస్ట్ బి 2023 కు ఎక్స్‌లెన్స్ ఇన్ స్కూల్ అవార్డుకు ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. ఆగస్టు 23 వ తేదీన మారిషస్ సెక్రటేరియట్లో ఆ దేశ అధ్యక్షుడు చేతుల మీదుగా పురస్కారాన్ని ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి అందుకోనున్నారనీ చెప్పారు. భవిష్యత్ లో ఆయన మరిన్ని పురస్కా రాలు అందుకోవాలని వారు ఆకాంక్షించారు.

సీపీఐ బస్సు యాత్రను జయప్రదం చేయండి
నగర సమితి సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, మానవ హక్కులను హరిస్తూ అరాచక పాలనా చేస్తున్న మోడీ, జగన్‌లను అధికారం నుండి దింపడమే లక్ష్యముగా ఈ నెల 17 నుండి సెప్టెంబర్ 8 వరకు సిపిఐ రాష్ట్ర వ్యాప్త బస్సు యాత్ర జరుగుతున్నదని అన్ని వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కోరారు. శుక్రవారం స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో నగర కార్యవర్గ సభ్యులు బ్రహ్మం అధ్యక్షతన సిపిఐ నగర సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన చంద్ర మాట్లాడుతూ 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ అన్నీ గొప్పలే చెప్పుకొన్నారు గాని వాస్తవాలు మాట్లాడలేదని తన తొమ్మిదేళ్ల పైబడిన పాలనలో దేశం విద్వేష విషభాండంగా మారిపోయిన చేదు వాస్తవాన్ని చెప్పుకోలేదన్నారు. అల్ప సంఖ్యాకుల ఆహారాన్ని కూడా ద్వేషించి వారిని కష్టాలు పాలు చేసిన సందర్భాల్లో తాను ఎందుకు మౌనం పాటించవలసి వచ్చిందో జాతికి వివరించలేదని దేశం వెలిగిపోతున్నది, ప్రపంచమంతా మన వైపే చూస్తున్నది అని గొప్పలు చెప్పుకొంటే సరిపోతుందా? అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ మణిపూర్‌ను గురించి నాలుగు ముక్కలు మాట్లాడారు. ఇంత వరకు దీనిపై మౌనం పాటించారు. ఈ మధ్య ఒకసారి సిగ్గుపడవలసిన సందర్భం అన్నారు. రాజ్యాంగాన్ని నెమ్మది నెమ్మదిగా నీరుగార్చే పని సాగుతున్నదన్నారు. ఇటువంటి నేపథ్యంలో దేశం ముందుకుపోతున్నదని ఎలా చెప్పుకోగలరు? ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం ప్రబలిపోయి చదువుకొన్న యువతకు సరైన ఉద్యోగాలు లభించడం లేదని గ్రామీణ వ్యవసాయ ఆధార పరిశ్రమలను నెలకొల్పేందుకు గట్టి చొరవ తీసుకొంటున్న జాడలు లేవని ఇది అందరికీ తెలిసిన చేదు సత్యమన్నారు. సంఘ్ పరివార్ అజెండా అమలుకు బలి పశువులయిపోతారు.దేశం మరింతగా మత కలహాగ్నుల గుండమైపోతుంది. కార్పొరేట్లు, దళారీల చేతుల్లో ప్రజలు దుర్భర పరిస్థితిని అనుభవిస్తున్నారు. ధరలు పేట్రేగిపోతున్నాయి. ప్రజలు తమ బతుకులను సవ్యమైన మార్గంలో నడుపుకోలేని స్థితిలో ఉన్నప్పుడు దేశం ఎంత ముందడుగు వేసినట్టు చెప్పుకొన్నా నిష్ఫలం. ప్రధాని మోడీ ప్రభుత్వం గత తొమ్మిదేళ్లకు పైబడి చేసిందంతా కార్పొరేట్ సంస్థలకు పబ్లిక్ రంగ పరిశ్రమలను ధారాదత్తం చేయడం, ఆశ్రిత పెట్టుబడిదారీ వ్యవస్థను మరింత ప్రోత్సహించడమే. అదానీ, అంబానీల పల్లకీలు మోయ డమే. దీని వల్ల ఎంతగా అరిచి ఎన్ని గొప్పలు చెప్పుకొన్నా వృథాయే అన్నారు. మోడీ ప్రభుత్వం చేసే ప్రజా వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తోచా తప్పకుండా అమలు చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర విభజన హామీలను, నిధులను, కడప ఉక్కు ఫ్యాక్టరీ సాధించడంలో ఘోరంగా విఫలం చెందారన్నారు. మోడీ, జగన్‌ల నయవంచక పాలనకు వ్యతిరేకంగా రాష్ట్రంను రక్షించుకుందాం.. దేశాన్ని కాపాడుకుందాం.. అనే నినాదంతో ఈనెల 17వ తేదీన ప్రారంభమైన సిపిఐ బస్‌యాత్ర జిల్లాలో ఈనెల 30, 31వ తేదీన ఉంటుందన్నారు. ఈ సందర్భంగా జరిగే ర్యాలీ, బహిరంగ సభలలో పెద్ద ఎత్తున ప్రజానీకం పాల్గొనాలని కోరారు. ఈ సమావేశములో సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు బాదుల్లా, గంగా సురేష్ కార్యవర్గ సభ్యులు మనోహర్ రెడ్డి, సావంత్ సుధాకర్, మల్లికార్జున, ఓబయ్య, శంకర్ నాయక్, భాగ్యలక్ష్మి, లింగన్న, నాగరాజు, ఆర్.బాబు, నాగిరెడ్డి, నరసింహారావు, ఈశ్వరయ్య, పకీరప్ప, సుబ్బరాయుడు, రాహుల్, నాగేంద్ర, మైనుద్దీన్, సంజీవ్ పాల్గొన్నారు.

ఫామ్- 10ఎ గడువు పొడిగింపు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్మిత్ రోడ్‌లో ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ నందు ఆదాయపు పన్ను చట్టాలు, ఫార్మ్ 10ఎ అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సు ముఖ్యఅతిథిగా తిరుపతి ఆదాయ పు పన్ను అధికారి కేసీ శ్రీకాంత్ మాట్లాడుతూ ఆదాయపు పన్ను సంచాలకులు మినహాయింపు బి.బాలకృష్ణ ఐఆర్ఎస్, సంయుక్త సంచాలకులు మినహాయింపు కోటేశ్వరమ్మ ఆదేశాలను అనుసరించి అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతున్నది. కడప నగరంలో ఉన్న చార్టర్డ్ అకౌంటెంట్, ఆడిటర్స్ మరియు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఆదాయపు పన్ను చట్టాలు, నూతన సవరణలు, ఫామ్-10ఎ మీద అవగాహన నిర్వహించారు. ఫామ్-10ఎ 30/09/2023 గడువు లోపల ఫైల్స్ చేయమని అధికారి శ్రీకాంత్ కోరారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా చార్టర్డ్ అకౌంటెంట్ అధ్యక్షులు ఖాజా హుస్సేన్, నిహార్స్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జయరామ్‌తో పాటు నగరంలో ఉన్న స్వచ్ఛంద సంస్థలు ప్రతినిధులు పాల్గొనడం జరిగింది.

అసత్య ఆరోపణలు చేయడం తగవు: వైసీపీ

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ఉండవల్లి ఎమ్మెల్యే శ్రీదేవికి మంత్రి పదవి దక్కలేదనే అక్కసుతో వైకాపా నాయకులు పై తప్పుగా మాట్లాడటం సరికాదని వైకాపా మహిళా విభాగం రాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎం.కె. రత్నకుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఓటు వేసిన ఆమె ప్రస్తుత ఒక బాధ్యత మన పదవిలో ఉండి బూతులు మాట్లాడటం సిగ్గు అనిపించలేదా అని ప్రశ్నించారు. మీరు చెప్పినట్టుగానే వైకాపా నాయకులు మిమ్మల్ని ఏమీ పీకలేదని మీ పక్కనున్న పెద్ద బాబు, చిన్న బాబులే పీకుతారని ఎద్దేవా చేశారు. నిన్నటి వర కు జగన్ నా గుండె చప్పుడు జగన్ అని చెప్పిన మీకు ఇప్పుడు ఆ చప్పుడు ఏ ని ప్రశ్నించారు చిన్నారుల గుండె ఆపరేషన్లకు సాయం చేసేది ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పిన మీరు ఇప్పుడు ఎందుకు విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. పేద ప్రజల సంఖ్య కోసం కృషి చేస్తున్న సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం మాని ఆత్మ పరిశీలన చేసుకోవాలని ఆమె సూచించారు. ఇప్పటికైనా ఊసరవిల్లిలా రంగులు మార్చకుండా ఉండాలని హితవు పలికారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండల పరిధిలోని అక్కలరెడ్డిపల్లె నరసింహారెడ్డి (56)అనే వ్యక్తి గుండెపోటుతో శుక్రవారం మృతి చెందాడు. నరసింహారెడ్డి సీపీఎం పార్టీ, ప్రజా సంఘాల పార్టీలతో పాటు రైతుసంఘం నాయకులుగా, ఎన్‌పీఆర్‌డి(వికలాంగుల సంఘం) వారి బంధువులు, కుటుంబసభ్యులు పార్టీలో అనేక రకాల సేవలు చేశారు. ఆయన హఠాత్తుగా మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన మృతదేహానికి తోట్లపల్లె సర్పంచ్ రాయపురెడ్డి లక్ష్మిదేవి, సర్పంచ్ తనయుడు నరసింహారెడ్డిలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని కమ్యూనిస్టు పార్టీలో సీపీఎం, ప్రజాసంఘాలలో పనిచేసి, ప్రజల సమస్యలపైన నిలబడి పరిష్కరించేవారన్నారు. ఆయన ఉదయం పొలంలో పనిచేసుకుంటూ ఒక్కసారిగా హఠాత్తుగా పడిపోయారని అన్నారు. ఆయన మృతదేహాన్ని ఆయన సొంత గ్రామమైన తోట్లపల్లె గ్రామానికి తరలించారు.

భక్తులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్ఐ

విశాలాంధ్ర-వేంపల్లె: గండి అంజన్నను దర్శించుకునే భక్తులు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తిరుపాల్ నాయక్ అన్నారు. శ్రావణమాసంలో తొలి శనివారం కానుండటం తో ఆయన ముంద స్తుగా శుక్రవారం నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణ మాసంలో గండిక్షేత్రానికి భక్తులు విశేష సంఖ్యలో వస్తారన్నారు. స్థానికంగానే కాకుండా జిల్లా, జిల్లాయేతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు వస్తారన్నారు. అయితే గండిక్షేత్రానికి వేంపల్లె మీదుగా వెళ్లాల్సి ఉందన్నారు. పులివెందుల, ప్రొద్దుటూరు, కడప వైపు వారందరూ నాలుగు రోడ్ల కూడలి చేరుకుని ఆ తర్వాత గండిక్షేత్రం వెళ్లాల్సి ఉందన్నారు. దీని వల్ల ఎక్కువ సంఖ్యలో భక్తులు ఇక్కడ గుమికూడే అవకాశం ఉందన్నారు. మూడు, నాలుగు శనివారాలల్లో ఇసుకవేస్తే రాలని జనం ఉంటారన్నారు. ఇదే అదనుగా భావించిన దొంగలు ఇక్కడ మాటు వేసే అవకాశం ఉందన్నారు. ఈ విషయాన్ని తాము దృష్టిలో ఉంచుకుని సీఐ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఇక్కటి పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. చీమ చిటుక్కుమంటే చాలు పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. దొంగతనాల నియంత్రణకు వందశాతం పోలీస్‌శాఖ కృషి చేస్తుందన్నారు. అయితే చిన్నారులను వారి వెంట ఉండేలా చూసుకోవాలన్నారు. అవసరమైతే పోలీసుల సహకారం కూడా భక్తులు తీసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. ఏది ఏమైనా భక్తులు కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

'వీరులకు వందనం' కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : స్వాతంత్ర్య సముపార్జన కోసం పోరాటం చేసి ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీలో వీరులకు వందనం కార్యక్రమం నిర్వహించారు.స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను మననం చేసుకుంటూ నివాళి అర్పించారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య బి.ఆంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సంగ్రామంలో ఎందరో మహానుబావులు స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు సైతం త్యాగం చేసిన చరిత్ర ప్రస్తుత తరానికి తెలియజేసేందుకు భారత ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టినట్లు వెల్లడించారు. ఎందరో మహనీయుల త్యాగం ఫలితంగా స్వాతంత్ర్య భారతావని ఏర్పడిందని అన్నారు. అనంతరం స్వాతంత్ర్యం సమర యోధుల కుటుంబ సభ్యులను ధైర్యవంతులను, రిటైర్డ్ డిఫెన్స్ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రార్ రాజేష్ కుమార్ రెడ్డి,స్వాతంత్ర్యం సమర యోధుల కుటుంబ సభ్యులు న్యాయవాది ఆంధ్ర హైకోర్టు టేకూరు సురేష్ కుమార్,డిఫెన్స్ ఎక్స్- సర్వీస్‌మెన్ అసోసియేషన్ నెటిల్ బాల వీర రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ బి గోపాల్ రెడ్డి సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఉషా మాధురీ, రమా దేవి, అధ్యాపకులు, పాల్గొన్నారు.

పులివెందులలో పుంజుకుంటున్న కాంగ్రెస్
40కుటుంబాలు చేరిక-అభయమిస్తున్న వేలూరు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందులలో కాంగ్రెస్‌పార్టీ పుంజుకుంటోంది, ఒకే రోజు 40 కుటుంబాలు పార్టీలో చేరడం ప్రత్యర్థి పార్టీలను కలవరపాటుకు గురిచేస్తోంది. పార్టీలో చేరిన వారందరికీ ఆ పార్టీ పులివెందుల అసెంబ్లీ ఇన్‌చార్జి వేలూరు శ్రీనివాసరెడ్డి అభయమిస్తున్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీలో లింగాల, సింహాద్రిపురం మండలాల నుంచి పలు కుటుంబాలు శుక్రవారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలో చేరిన వారందరికి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ కండువాగప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పులివెందుల నియోజకవర్గంలో అనేక కుటుంబాలు కాంగ్రెస్‌పార్టీలోకి చేరుతున్నా యన్నారు. ముస్ముందు మరిన్ని వలసలు వస్తాయని ఆయన తెలిపారు. రాష్ట్ర విభజన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పునర్వవస్థీకరణ చట్టం ప్రకారం అప్పటి యుపిఎ ప్రభుత్వం పలు అంశాలను రూపొందించిందన్నారు. వీటిలో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేకహోదా, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యత, కడపకు ఉక్కు పరిశ్రమ, విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్, ఉత్తరాంధ్ర జిల్లాతో పాటు రాయలసీమకు బుందేల్‌కండ్ తరహాలో ప్రత్యేక ప్యాకేజీ మరిన్ని అంశాలు ఉన్నాయన్నారు. విభజన అనంతరం అధికారం చేపట్టిన టిడిపి ప్రస్తుత వైసీపీ ప్రభుత్వాలు విభజన అంశాలలో ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. దీంతో రాష్ట్ర రెండు దశాబ్దాలు వెనక్కి వెళ్లిందన్నారు. అదే కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే విభజన అంశాలతో పాటు ఆరుసూత్రాల అమలు కార్యక్రమాన్ని మెనిఫెస్టోలో పొందుపరచామన్నారు. టిడిపి, వైసీపీ మేనిఫెస్టోలను బేరీజు వేసుకుంటే కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోకు ఏ మాత్రం సరితూగవన్నారు. దివంగతనేత, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభివృద్ధి స్ఫూర్తితో ఎన్నికలకు వెళతామన్నారు. రూ.500లకే వంట గ్యాస్ సిలెండరు, ప్రతి రైతుకు రూ.6లక్షల వరకు రుణమాఫీ, ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.6వేలు చొప్పున ఆర్థికసాయం అందిస్తామన్నారు. దేశమంతటా కాంగ్రెస్ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో దేశంలోనూ రాష్ట్రంలోనూ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కాంగ్రెస్‌పార్టీలో చేరిన వారిలో లింగాల మండలం నుంచి నూర్‌బాషా, సిద్దయ్య, రాజాకులాయప్ప, రజాక్, మల్‌రెడ్డి, అక్బర్, పెదరెడ్డెప్ప, రాజా, ఇస్మాయిల్‌బాషా, లేపాక్షి పరీద్, అలాగే సింహాద్రిపురం మండలం నుంచి శివశంకర్, శివ, కృష్ణమూర్తి, శీను, వేదవికాస్, బాబు, శ్రీకాంత్‌లు ఉన్నారు. కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ కన్వీనరు బాషా, పులివెందుల పట్టణ, రూరల్ అధ్యక్షులు శ్రీకాంత్, కె తిరుపాల్‌రెడ్డి, వేముల మండల నాయకుడు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్త ఒక సైనికుడుగా పని చేయాలి : టీడీపీ

విశాలాంధ్ర- కడప కార్పొరేషన్ : కడప నగరంలోని కోఆపరేటివ్ కాలనీలో గల తన కార్యా లయంలో తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ వి.ఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ కడప నగరంలోని 43వ డివిజన్ సీనియర్ నాయకుడు సజ్జా సాయిబాబా మృతి చెందిన స్థానంలో పాత కమిటీ వుంటుదని నూతనంగా సయ్యద్ యూనుస్ 43వ డివిజన్ అధ్యక్షులుగా నియమించి నియామక పత్రం అందివ్వడం జరిగింది. ప్రతి కార్యకర్త తెలుగుదేశం పార్టీలో ఒక సైనికుడిగా పనిచేయాలని కష్టపడ్దాం. నాయకుడు కార్యకర్తల లక్షణములు రాబోయే రోజులలో కడప నియోజక వర్గంలో తెలుగు దేశం పార్టీ జెండాను ఎగరవేసి ఈ రాష్ట్రానికి దశ దిశ నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసు కొని కులమతాలకు అతీతంగా పాలన సాగిస్తూ కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అమీర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, కొండా సుబ్బయ్య, నజీర్ మేకల వెంకటేష్ యాదవ్, సానపు రెడ్డి రవిశంకర్ రెడ్డి, బండి జయశేఖర్, గాజులపల్లె రాఘవ, మేకల దేవ, దస్తగిరి, ప్రేమ్ కుమార్, షేక్ ఇమ్రాన్ ఆదిల్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

టి. చదిపిరాల్ల గ్రామంలో పంట పొలంబడి

విశాలాంధ్ర- కమలాపురం : మండలం పరిధి లోని టి. చదిపిరాల్ల గ్రామంలో వరి పంట పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసే సమయంలో నారు కొనలు తుంచి నాటాలని వివరించారు. దీని ద్వారా వరి లో కాండం తొలుచు పురుగు ను గుడ్డు దశ లోనే నివారించవచ్చు అని తెలిపారు. వరిలో తప్పని సరిగా కాలి బాటలు 2మీటర్లకి గాను 20 సిఎం వదులుకొని కాలిబాటలు తీసి సుడిదోమ పురుగు ను నివారించవచ్చు అని తెలిపారు. వరి నాట్లు నాటిన రెండు వారాలు తరువాత కార్బో ఫ్యూరాన్ 3జి లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు తప్పని సరిగా వాడాలి లని తెలిపారు. తద్వారా కాండం తొలుచు పురుగు,ఉల్లి కోడు, ఆకుముడత పురుగులను నివారించవచ్చు అని తెలిపారు. రైతులు వారు సాగు చేస్తున్న పంటలకు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అనంతరం మండల వ్యవసాయ అధికారి సరస్వతి, వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, వీఏఏలు మమత, వెంకట కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

యువతీ, యువకులకు ఆటల పోటీలకు ధరఖాస్తులు

విశాలాంధ్ర-బ్రహ్మంగారి మఠం: మండలంలోని గ్రామాలలో యువతీ, యువకులు ఆటలపై ఆసక్తి ఉన్నవారు తమ ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవచ్చని మండల అభివృద్ధి అధికారి వెంగ మునిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతీ, యువకులు 17సంవత్సరాలు పైబడి ఉన్న వారు ఐదు రకాల ఆటల పోటీలో పాల్గొనే వారు తమ దగ్గర్లో ఉన్న సచివాలయంలో ఆధార్‌కార్డు, మొబైల్ నెంబర్‌తో ఆన్‌లైన్ ద్వారా నమోదు చేయించుకోవాలన్నారు బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో, క్రికెట్, వాలీబాల్ పోటీలు ఉంటాయని ఆయన తెలిపారు. ఆసక్తి ఉన్న వారు వెంటనే వారి సచివాలయంలో పేర్లు నమోదు చేయించుకోవచ్చని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

చిరు వ్యాపారులకు వడ్డీ రహిత రుణాలు

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: జమాతే ఇస్లామీ హింద్ ప్రొద్దుటూరు శాఖ ఆధ్వర్యంలో ఖిద్మత్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ స్థాపించి చిరు వ్యాపారులకు వడ్డీ రహిత రుణాలు అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్మిక నేత చింతకుట కుతుబుద్దీన్‌తో రుణాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాతే ఇస్లాం హింద్ ప్రొద్దుటూరు నియోజికవర్గంలో ఒక కొత్త సంస్కరణ తీసుకువచ్చి పేద, మధ్య తరగతి చిరు వ్యాపారులకు వడ్డీ రహిత రుణాలు అందించడం చాలా గొప్ప కార్యక్రమం అన్నారు. అదేవిధంగా ప్రొద్దుటూరులోని పట్టణ చిరు వ్యాపారులు ఈ బ్యాంకు ఇచ్చిన రుణాలు తిరిగి చెల్లించి, తిరిగి వేరొకరికి కూడ ఉపయోగపడేలా ప్రతి ఖాతాదారుడు ఒక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంసీ ప్రెసిడెంట్ సలీం, న్యాయవాది వినోద్, కార్మిక నాయకులు దాదాపీర్, రాజు, బాషలు పాల్గొన్నారు.

నేతాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : బ్రిటీష్ పాలన నుండి భారత్ ను విముక్తి చేసేందుకు నిర్వహించిన స్వాతంత్ర్య ఉద్యమంలో అలు పెరిగిన పోరాటం చేసిన నేతాజి సుభాష్ చంద్రబోస్ మహనీ యుడని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ అన్నారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 78వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజ నేయ ప్రసాద్ నేతాజీ పటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య బి. ఆంజనేయ ప్రసాద్ మాట్లాడు తూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంతో చురుకైన పాత్ర పోషించి రాజీలేని పోరాటం చేశారన్నారు. నేతాజి చూపిన మార్గంలో యువతి పయనించాలన్నారు. ఆయన ఆశయాల సాధమే నిజమైన నివాళులన్నారు.నేతాజీ స్వాతంత్ర్యం కోసం తన రక్తం ధార పోసిన భారత స్వాతంత్ర సమరయోధు డని, నా భారత జాతి కోసం ఈ క్షణమే నా ప్రాణం అంకితం చేస్తున్నాను అని శపథం చేస్తూ ఉక్కు నరాలు బిగించి, ఇనుప కండరాలతో జైహింద్ అని నినదిస్తూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న ధీరోదాత్తుడు నేతాజీ అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్ రెడ్డి, అదనపు పరీక్షా నియంత్రణ అధికారి డాక్టర్ ఇ.సీ.సుప్రియ,సేవా పథక ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఉషా మాధురీ, రమా దేవి, నేషనల్ ఈవెంట్ కోఆర్డినేటర్ మనోహర్ రావ్, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అన్నమయ్య జిల్లా



రెండో వార్డు పోలింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లోని రెండో వార్డు పోలింగ్ ఉప ఎన్నికల సందర్భంగా నేడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రెండో వార్డుకు సంబంధించి పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చక్రి నాయక్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లెక్కింపు జరుగుతుందని ఐదు గంటలకు ఫలితాలు వెలుపడతాయని ఆయన తెలిపారు .పోలింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు .సిఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో డీఎస్పీ సిఐ నలుగురు ఎస్సైలు 36 మంది పోలీసులు 10 స్పెషల్ డిపార్ట్మెంట్ పోలీసులు అందుబాటులో ఉన్నారని సిఐ తెలిపారు. ఏది ఏమైనా ఉప ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఓటరు తమ ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ మరియు డిఎంఎఫ్ నిధులు రూ.21.60 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత నిచ్చి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ గిరీష పి.ఎస్ ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీసీ హాలు లో ఎంపీ ల్యాడ్స్ మరియు డిఎంఎఫ్ నిధులతో జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై సిపిఓ, మైనింగ్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యుఎస్ ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహిం చారు. అన్నమయ్య జిల్లాలో ఎంపీ లాడ్స్ మరియు డిఎంఎఫ్ నిధులతో 417 వివిధ అభివృద్ధి పనులను రూ.21.60 కోట్ల అంచనాతో చేపట్టడం జరిగిందని కలెక్టర్ అన్నారు. ఇందులో ఎంపి లాడ్స్ నిధులు రూ.12.02 కోట్లతో 302 పనులను చేపట్టగా ఇప్పటివరకు రూ.3.52 కోట్లు ఖర్చు చేసి 100పనులను పూర్తి చేశారన్నారు. అలాగే డిఎంఎఫ్ నిధులు రూ.9.58 కోట్ల అంచనాతో 115 పనులు చేపట్టగా.. రూ. 2.69కోట్లు ఖర్చు చేసి 32 పనులు పూర్తి చేశారన్నారు., 79 పనులకు పరిపాలన పరమైన అనుమతులు మంజూరు కాగా మిగిలిన వాటికి అనుమతులు పొందాల్సి ఉందన్నారు. ఆయా నిధులతో ప్రణాళిక ప్రకారం ప్రాధాన్యత పనులను చేపట్టడం జరిగిందన్నారు. సదరు పనులను త్వరితగతిన పూర్తి చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. పూర్తి అయిన పనులకు సంబంధించి ఎప్పటికప్పుడు బిల్లులు అప్లోడ్ చేయాలన్నారు. పూర్తి చేసిన పనుల బిల్లులను ఒక వారంలోగా సమర్పించాలన్నారు. లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయడంలో చిత్తశద్ధితో కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలపై సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో సిపిఓ కృష్ణా నాయక్, ప్లానింగ్ శాఖ ఏడి వెంకట్, జిల్లా మైనింగ్ అధికారి రవిప్రసాద్, ఆర్డబ్ల్యుఎస్ఈ ప్రసన్న కుమార్, జిల్లా ట్రెజరీ అధికారి మహబూబ్, ఇంజినీరింగ్ శాఖల ఈఈలు, జేఈలు తదితరులు పాల్గొన్నారు.

నెలాఖరుకు ప్రాధాన్యత భవనాలు పూర్తి కావాలి: ఈనెల చివరిలోగా ప్రాధాన్యత భవనాల నిర్మాణాలు పూర్తి కావాలని పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్ లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ప్రాధాన్యత భవనాల పురోగతిపై పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత భవనాలకు సంబంధం చిన నిర్మాణాల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా గ్రామ సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్సార్ ఆరోగ్య కేంద్రాలు, తదితర భవన నిర్మాణాలను చేపడుతోందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. వచ్చేవారం నాటికి 18 బిల్డింగులు పూర్తి కావాలని ఆదేశించారు. గత నెలలో కేటాయించిన లక్ష్యాలను ఇంకా పూర్తి చేయలేదని, వెంటనే లక్ష్యాలను చేరుకునేలా అధికారులు చూడాలన్నారు. నిధులకు ఎలాంటి కొరత లేదని తెలిపారు. జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చేలా భవనాల నిర్మాణంలో పురోగతి చూపించి నిర్దేశిత సమయంలోగా అన్ని భవన నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. సీరియస్ గా పని చేయకపోతే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఈఈ రామచంద్రనాయక్, డిఈలు, ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

శనేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలోని పోలి చెరువు గట్టుపై వెలసిన శనేశ్వర స్వామి ఆలయం లో శుక్రవారం అప్పజోడు విజయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ నర్మదా బాణలింగము మరియు పార్వతి దేవి దేవతల ప్రతిష్టలు చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తు న్నారు. ఆలయంలో తొమ్మిది రోజులు ప్రతిష్ట కార్యక్రమా లను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆరవ రోజు ప్రత్యేక పూజల్లో భాగంగా రుద్రాభిషేకం, సప్త సిద్ధి, పారాయణం, దీక్ష హెూమం, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరసా రవికుమార్ స్వామి, బండాత్మకూరు శివకుమార్, స్వామి యశ్వంత్ స్వామి,దత్తాత్రేయ స్వామి, ప్రకాష్ నారాయణ శాస్త్రి, సాయి నందు శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆడబిడ్డ వివాహానికి నిత్యావసర సరుకులు వితరణ

విశాలాంధ్ర-రాయచోటి: ఆడబిడ్డ వివాహానికి కావాల్సిన నిత్యవసర సరుకులు అందించి ఆ కుటుంబాన్ని జిన్నా సేవా సంస్థ ఫౌండర్ మహమ్మద్ షరీఫ్ ఆదుకున్నారు. రాయచోటి పట్టణం రాజుల కాలనీకి చెందిన నిరుపేద కుటుంబంలో తల్లి తండ్రి లేని ఆడబిడ్డకు వివాహం నిశ్చయించడంతో పాప వివాహ బాధ్యతలు చూసుకుంటున్న తాతకు కలిగిన ఆర్థిక ఇబ్బందులను సోదరుడు మహమ్మద్ అలీ ఎజిన్నా సేవా సంస్థఎకు తెలుపగా సంస్థ వారు వివాహానికి కావలసిన బియ్యం సరుకులు అందించడం జరిగినది.

రైతు ఉత్పత్తి దారుల సంస్థ సభ్యుల ఎన్నిక

విశాలాంధ్ర-బి.కొత్తకోట: బి.కొత్తకోట మండల రైతు ఉత్పత్తి దారులసంస్థ జనరల్ బాడీ సమావేశం శుక్రవారం స్థానిక వెలుగు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మండల రైతు సంఘము అధ్యక్షులుగా సూరపువారిపల్లికి చెందిన కె.రాజ శేఖర్ రెడ్డి ని జనుపువారిపల్లి కి చెందిన సోము శేఖర్ ఉపాధ్యక్షులుగా. బి కొత్తకోటకు చెందిన టీ ప్రభాకర్ కార్యదర్శిగా. బద్దిపల్లికి చెందిన రవీంద్రారెడ్డి ఉప కార్యదర్శిగా. గట్టు కు శిక్షణ చెందిన జాకీర్ కోశాధికారిగా. ఎన్నుకున్నట్లు ఉపాధి హామీ ఏపిఎం తెలిపారు.

విద్యార్థులకు కెనరా విద్యా జ్యోతి చెక్కులు అందజేత

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ సౌజన్యంతో విద్యార్థినులకు కెనరా విద్యా జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 తరగతి విద్యార్థినుల నుంచి పదవ తరగతి విద్యార్థినిల వరకు ఈ ప్రోత్సాహక బహుమతిని అందజేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి జయన్న తెలియజేశారు. వీరిలో ఆరవ తరగతి నుంచి మౌనికకు 2500,ఏడవ తరగతి నుంచి రాణి కి 2500,ఎనిమిదవ తరగతి నుంచి జేస్టాకు 5000 రూపాయలు 9వ తరగతి కౌసల్యాకు 5000 రూపాయలు పదవ తరగతి మహేశ్వ రికి 5000 రూపాయలు చెక్కులు వారి తల్లిదండ్రులకు అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజల తాగునీటి కష్టాలు కనిపించవా :సిపిఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : కాకుళరం గ్రామ పరిధిలోని కొత్త రాచపల్లి తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్య దర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా దాదాపు 60 కుటుంబాలు తాగడానికి నీళ్ల కోసం అవస్థలు పడుతుంటే కనీసం అధికారులు ఎవరు పట్టించుకోలేదని అప్పటికే ఉన్న చేతిపంపు బోర్లులో గంటల తరబడి కొట్టిన బిందెడు నీళ్లు రాకపోవడం వ్యవసాయం మరి కూలి పనులు మాను కొని ఎప్పుడు నీళ్లు వస్తాయి వ్యవసాయ బోర్లు దగ్గర ముసలి వాళ్లు ఆడవాళ్లు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్ప డిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికా రులు స్పందించి వారి యొక్క తాగునీటి సమస్యను పరిష్కరిం చాలని లేనిపక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

చిరుధాన్యాల సాగును అధికంగా ప్రోత్సహించాలి

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలో చిరుధాన్యాల ఉత్పత్తి, విస్తీరణాన్ని గణనీయంగా పెంచాలని వ్యవసాయ అధికా రులకు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి సూచించారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో జిల్లా వ్యవసాయ సలహా మండలి బోర్డు చైర్మన్ అధ్యక్షతన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్షా సమావేశం జరిగింది. జిల్లాలో చిరుధాన్యాల సాగును ప్రోత్సహించాలని, వర్షభావ పరిస్థితుల్లో ఇస్తున్నటువంటి ప్రత్యామ్నాయ విత్తనాలలో చిరుధాన్యాలకు ప్రాధాన్యత కల్పించి సాగును పెంచాలని మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి అధికారులకు సూచిం చారు. విత్తనాలు, పురుగుమందులు సకాలంలో రైతులకు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సల హా మండలి సమావేశంలో లేవనెత్తిన సమస్యలన్నీ కూడా అధికారులు నోట్ చేసుకొని ఎప్పటిక ప్పుడు సంప్రదిస్తూ రైతుల సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లాలో కౌలు దారు పత్రాలు గణనీయంగా ఇవ్వడం జరిగిందన్నారు., వీరందరికీ బ్యాంకుల ద్వారా లోన్ ఇప్పించే విధంగా అధికారులు కృషి చేయాలని, వీటికి బ్యాంకులు కూడా సహకరించాలని ఎల్ డిఎంను జిల్లా వ్యవసాయ అధికారి కోరారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహాలు సభ్యులు భోదేశావలి, జిల్లా స్థాయి అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు.

చిప్పిలి చెక్‌డాంను పరిశీలించిన బి.టెక్ విద్యార్థులు

విశాలాంధ్ర-మదనపల్లి: విజిట్‌లో భాగంగా మదన పల్లె, చిప్పిలి సమీపంలో గల చిప్పిలి చెక్ డాం పనులను సందర్శించారు. అక్కడ పని తీరును వై విజయ భాస్కర్, అసిస్టెంట్ ఎక్సిక్యూటివ్ ఇంజనీర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్, మదనపల్లె ను అడిగి తెలుసుకున్నారు. అక్కడ జరుగుతున్న డిఫరెన్సెల్ జియో స్పెషియల్ పొజిషనింగ్ సిస్టం ద్వారా భూమి స్థాయి యొక్క హెచ్చు తగ్గులను ఎలా కనుక్కోవాలో విద్యార్థులకు తెలియజేసారు. ఈ పరికరం దాదాపుగా 32 సాటిలైట్ లతో అనుసంధానమై పనిచేస్తుందని, దీని కచ్చితమైన ఫలితాలను పొందవచ్చని విద్యార్థులకు తెలిపారు. సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ టెక్నాలజీ ఎంతో ముఖ్యమని, విద్యార్థులు వీటిని సకాలంలో లో వీటి గురుంచి తెలుసుకోవాలని అన్నారు. ఎతైన కట్టడాలలో ఇటువంటి కచ్చితమైన ఫలితాలు ఎంతో ముఖ్యమని, కట్టడం లో నాణ్యత ముఖ్యమని విద్యార్థులకు తేలియాజేశారు. కార్యక్రమం లో విద్యార్థులు మరియు అధ్యాపకులు డాక్టర్ ప్రేమనాథ్ బోమ్మిక్, అనిత మరియు వీరేష్ లు పాల్గొన్నారు.

జగన్ను ఆశీర్వదించండి: ఎమ్మెల్యే చింతల

విశాలాంధ్ర-పీలేరు:- రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదిం చాలని పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పద్మా వతి నగర్,లైబ్రరీ వీధులలో ఆయన ఇంటింట ప్రచారాన్ని నిర్వ హించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి గడపగడపకు ఆయన ఆప్యాయంగా పలకరిస్తూ ప్రభుత్వం అందిస్తు న్న సంక్షేమ పథకాలను అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. ఏ ఒక్కరి కైనా ఎలాంటి సమస్యవచ్చిన,సంక్షేమ పథకాలు అందక పోయిన వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం మీ ఇంటికే వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోపీలేరు మాజీ ఎమ్మెల్యే జీవీ. శ్రీనాథ్ రెడ్డి,పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా (యంగ్ స్టార్), మహిత ఆనంద్,ఎంపీ పి అర్ ఓ ఉదయ్ కుమార్ ఎన్ వి. చలపతి,వార్డు సభ్యులు,ఎంపీటీసీ లు,వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తిరుమావళవన్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర-మదనపల్లి : కులనిర్మూలనా పోరాట యోధుడు, వీసీకే పార్టీ జాతీయ అధ్యక్షుడు, చిదంబ రం పార్లమెంటు సభ్యుడు డాక్టర్ తోల్ తిరుమావళవన్ 61వ పుట్టినరోజు వేడుకలు మదనపల్లెలో ఘనంగా జరిగాయి. ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు వీసీకే పార్టీ మరియు భారతీయ అంబేద్కర్ సేన (బాస్) సంయుక్తంగా ఈ వేడుకలు నిర్వహిం చాయి. ఈసందర్భంగా పెద్ద కేక్ కట్ చేసి, తిరుమావళవన్‌కు పుట్టినరోజు శుభాకాంక్ష లు తెలియజేశారు. పాటలు, నినాదాల మధ్య ఎంతో ఉత్సాహ భరితంగా ఈ వేడుకలు జరిగాయి. అనంతరం బాస్ డైరెక్టర్ ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప అధ్యక్షతన జరిగిన జరిగిన సభలో వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ మాట్లాడుతూ మనుస్మృతి సృష్టించిన సాంఘిక, ఆర్థిక, రాజకీయ సమానతల్ని రూపుమాపి, భారతీయుల మధ్య సమానత్వాన్ని, సహేతుకమైన జీవన విధానాన్ని, సోదర భావాన్ని నెలకొల్పడానికి రెండువేల సంవత్సరాలుగా మన దేశంలో బహుజన సామాజిక ఉద్యమ ప్రస్థానం కొనసాగుతోందని చెప్పారు. మోదీ ఏలుబడిలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, తత్కారణంగా ప్రజాస్వామ్యానికీ ప్రమాదం ఏర్పడిందని, ఈనేపథ్యంలో "రాజ్యాంగాన్ని రక్షించుకుందాం - ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం" అన్న నినాదంతో దేశంలోని ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులను ఏకం చేస్తున్న ఐక్యం చేస్తున్న సిసలైన అంబేద్కర్ వారసుడు తిరుమావళవన్ అని స్పష్టం చేశారు. ప్రజాకవి పోతబోలు రెడ్డెప్ప మాట్లాడుతూ ఉన్నత విద్యావంతుడైన తిరుమావళవన్, ప్రభుత్వ ఫోరెన్సిక్ డిపార్ట్మెంట్ లో సైంటిస్టు ఉద్యోగానికి రాజీనామా చేసి, పీడితవర్గ హక్కులు, ఆత్మగౌరవం కోసం అలుపెరుగనిపోరాటం చేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో బాస్ కేంద్ర కమిటీ సభ్యుడు బురుజు లక్ష్మీనారాయణ , విశ్రాంత ఉద్యోగులు వి. మునివెంకటప్ప, టీచర్ ఉత్తన్న, అడ్వకేట్ సోమశేఖర్ లతోపాటు వీసీకే మరియు బాస్ నాయకులు నీరుగట్టి రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, టి.ఎ. పీర్ బాషా, గిన్నెల మనోహర్ రెడ్డి, జి.వి. రమణ, రాయల్ సూర్య, రవిశంకర్, నారాయణ, గంగాధర్, కృష్ణ, జనా, నర్సీ, చిన్నా, శశి, భార్గవ్, రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-మదనపల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు తీవ్రంగా గాయపడే సంఘటన శుక్రవారం కురబలకోట మండలంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ముదివేడుకు చెందిన రవీంద్ర కుమారుడు కే.రాజేష్ (20) సొంత పని పైన బైకులు కడప క్రాస్ రోడ్డుకు వెళ్ళాడు. పని ముగించుకుని అక్కడి నుంచి తిరిగి స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యంలోని గుట్ట మలుపు వద్ద ఎదురుగా వస్తున్న ఆటోకు సైడ్ ఇవ్వబోయి అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించడంతో, ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు. ముదివేడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లె మండల కేంద్రానికి సమీపంలోని రెడ్డన్నగారిపల్లికు చెందిన అమలాపురం రఘునాథ్ రెడ్డి (55) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శుక్రవారం ఉదయం రాజంపేటకు వెళ్లి తిరిగిసుండు పల్లె తన స్వగ్రామం రెడ్డన్నగారిపల్లెకు వస్తుండగా సానేపాయి సమీపంలోని రాజంపేట ఘాట్ రోడ్ లో బుల్లెట్ బైక్ లో వస్తుండగా ప్రమాదం జరిగి తలకు బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. రఘు నాథరెడ్డి ఉద్యోగరీత్యా శ్రీకాళహస్తి దేవాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా విధు లు నిర్వహిస్తున్నారు. భార్యతో పాటు ఇద్దరు కుమారులు ఉన్నట్లు తెలిపారు. వారి కుటుంబంతోపాటు గ్రామంలో విషాధచాయాలు అలుముకున్నాయి.

మారెమ్మ ఆలయానికి దాతల విరాళం

విశాలాంధ్ర-బి కొత్తకోట: ములకలచెరువు మండ లం పర్తికోట గ్రామపంచాయతీలో వెలసిన గ్రామ దేవత అయిన దుర్గామాత స్వరూపిణి మారెమ్మ గుడి ప్రహరీ నిర్మాణానికి ప్రముఖ పారిశ్రామికవేత్త , మొరుసు కాపు రెడ్డి సంఘం నేత కదిరి నాథుని కోట దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి ఒక లక్ష రూపాయలు, గిరిధర్ రెడ్డి 50వేల రూపాయలు విరాళము అందించారు. ఈ సందర్భంగా మారెమ్మ ఆలయ నిర్మాణ పనులను గ్రామ ప్రజలు అందరూ కలిసి ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించారు. ఈ ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని గ్రామ పెద్దలు మాధవరెడ్డి, ప్రభాకర్రెడ్డి ,నరసింహారెడ్డి ,రాజశేఖర్ లు కలిసి పారిశ్రామిక వేత్త జయ చంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి తమ గ్రామంలో ఉన్న ఆలయానికి ఆహ్వానించారు. ఆయన శుక్రవారం ములకలచెరువు మండలంలోని పర్తీ కోట గ్రామానికి వెళ్ళగా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక ఆలోచనలు కలిగే అనేక ప్రాంతాల్లో ఆలయాల అభివృద్ధికి విరాళాలను అందిస్తున్నామన్నా రు. సనాతన ధర్మాన్ని, సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ విశ్వాసానికి, నమ్మకానికి నెలవయినా పురాతన ప్రాశస్తం కలిగిన దేవాలయాల అభివృద్ధికి తోడ్పడుతూ ఉందన్నారు. అప్పుడే మనకు ఆత్మసంతృప్తిని ఇస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఆలయాన్ని మీరందరూ సమిష్టిగా నిర్మించుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలందరూ కోరిక మేరకు తన వంతుగా లక్ష రూపాయలు,తన బావ అయినా మంత్రి గిరిధర్ రెడ్డి ద్వారా 50 వేల రూపాయలు అందించడం జరుగుతుం దన్నారు. అలా గే వేపూరు కోటకు చెందిన మార్కిరి ఆంజనేయ రెడ్డి రూ. 1116,మాజీ ఉప సర్పంచ్ ముత్ర శ్రీరాములు రెడ్డి రూ. 1116రూపాయలు అందించడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సర్పంచ్ కేశవరెడ్డి , ఎంపీటీసీ నరసింహనాయుడు ,ఎక్స్ వైస్ ఎంపీపీ నరసింహారెడ్డి , మాజీ సర్పంచులు రెడ్డప్ప రెడ్డి , మస్తాన్ రెడ్డి , మార్కిరి వారి పల్లి రెడ్డప్పరెడ్డి ,మార్కిరి ఆంజనేయ రెడ్డి ,మంత్రి గిరిధర్ రెడ్డి , దాధం లోకనాథరెడ్డి ,బాయి గడ్డ శివరాం రెడ్డి, శెట్టి పల్లి సురేంద్ర,మాధవ రెడ్డి,బి.శంకర్ రెడ్డి ,మామిడి గుంపుల ప్రభాకర్ రెడ్డి ,మలిగి శ్రీనివా సులు రెడ్డి ,సురేందర్ రెడ్డి , మగ్గాల భాస్కర్ , గాలేటివారిపల్లి శ్రీనివా సులు, స్టూడియో కాలేశా, ఆవుల మాధవరెడ్డి, కందుకూరు వెంకటేశ్వర రెడ్డి ,ఎస్ఎస్ రాజ శేఖరెడ్డి, ముత్ర శ్రీరాము లు రెడ్డి, మెకానిక్ చిన్న రెడ్డి ,ఎం మల్లికార్జున రెడ్డి ,శేఖర్ బాబు, రాయిని రాజశేఖర్ ,రేఖ రాణి, మాజీ ఉపసర్పంచ్ శివలింగారెడ్డి, కుమ్మరపల్లిలోల్ల సుధాకర్ రెడ్డి ,ఆవుల సాంబశివరెడ్డి, స్టోర్ శంకర్ రెడ్డి, దుసాని వారి పల్లి రమణారెడ్డి, పల్లి గడ్డ మద్ది రెడ్డి ,రెడ్డప్ప రెడ్డి, కే కేశవరెడ్డి, మల్లప్ప నాయుడు, బేరి చిన్నరెడ్డన్న, బి మల్లికార్జున రెడ్డి, రవీందర్ రెడ్డి, కే చిన్నపరెడ్డి, కే అమర్నాథ్ రెడ్డి, బాబు రాయిని రాజశేఖర్, సుధాకర్ పాల్గొన్నారు.

భవిష్యత్తుకు భరోసా టిడిపి ప్రభుత్వంతోనే సాధ్యం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : రాష్ట్రంలో భవిష్య త్తుకు భరోసా టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం అని నియోజకవర్గ ఇన్చార్జి కస్తూరి విశ్వనాథ నాయుడు పేర్కొన్నారు.శుక్రవారం ఓబులవారిపల్లి మండలం లోని చిన్నఓరంపాడు పరిధిలో బిసి కాలనీ,గొల్లపల్లి, ముదినాపల్లి తదతర గ్రామాలలో జరిగిన భవిష్యత్తుకు గ్యారంటీ మహాశక్తి కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి మహిళ కు,ప్రతి కుటుంబానికి అందిం చబోయే పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి 20,000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామన్నా రు. బిసి లకు రక్షణ చట్టం తెచ్చి అన్ని విధాలా అండగా నిలుస్తామన్నా రు. నియోజవర్గ పరిశీలకులు హెమాం బధర్ రావు మాట్లాడుతూ పూర్ టు రిచ్ అయిదేళ్లలో పేదల ఆదాయం రెట్టింపు చేసి పేదలను సంపన్నులను చేస్తాం అని స్థానిక ప్రజలకు వివరించారు.ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామ న్నారు. వైసిపి అరాచక ప్రభుత్వంలో అక్రమదాడులు, దౌర్జన్యాలు పెరిగిపోయి అమాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నా రు. బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమతం నాగరాజు మాట్లాడుతూ గతంలో చంద్రబాబు నాయుడు మొట్టమొదటిసారిగా డ్వాక్రా సంఘాలను ప్రవేశపెట్టినప్పుడు అప్పటి ప్రతిపక్షాలన్నీ అవహేళన చేశాయని ఆయన దార్శనికతతో రాష్ట్రంలోని డ్వాక్రా సంఘాలు విజయవంతంగా పనిచేస్తూ దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. డ్వాక్రా పథకం తరహాలోనే మహాశక్తి పథకం కూడా విజయవంతం కావడమే కాకుండా మహిళలకు ఆర్థిక స్వాలంబన చేకూరుస్తుం దన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు పులెల రమేష్ బాబు, మండల అధ్యక్షులు కొమ్మా శివ, సీనియర్ నాయకులు గుంటుమడుగు వెంకటేశ్వరరాజు, నాయుడోరి రమణ, వలిమి కుమార్, దుద్యాల అనితదీప్తి, శశివర్దన్, కటికం సునీత, నాగరాజు, ఇందిర తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అలా తప్పారు.. ఇలా పట్టుకున్నారు
సీఐ, ఎస్ఐ, పోలీసు సిబ్బందికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-పీలేరు: పీలేరులో ఇద్దరు విద్యార్థినీలు అదృశ్యంమయ్యారు. అలా తప్పిన బాలికలకు కేవలం 4గంటల వ్యవధిలోనే పీలేరు అర్బన్ సీఐ. మోహన రెడ్డి,ఎస్ఐ. నరసింహుడు, పీలేరు పోలీసులు పీలేరు, కలికిరి పరిసరప్రాం తాలలో గాలింపు చేపట్టారు. తక్షణమే పీలేరు అర్బన్ సీఐ. మోహన్ రెడ్డి వివిధ ప్రచారా మధ్యాలలో,సోషల్ మీడియాలో బాలికల అదృశ్య సంఘటన వివరాలు పంపినారు. వివరాలు.....బాలికల హాస్టల్ లో ఇద్దరు విద్యార్థినీలు అదృశ్య అయ్యారని,అందులో ఐదవ తరగతి చదువుతున్న యామిని(10),లల్లి (10) ఈ ఇద్దరు బాలికలు పీలేరు కోటపల్లి బాలికల హాస్టల్ నుండి ఉదయం 5.30 గంటలప్పుడు అదృశ్యం అయ్యారని పీలేరు సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. పిచ్చాటూరు కు చెందిన వీరిద్దరూ పీలేరు పట్టణం కోటపల్లి లో వున్న గిరిజన బాలికల గురుకుల పాఠశాల వసతి గృహంలో 5 వ తరగతి చదువుతున్నారు. వీళ్ళిద్దరూ ట్రాక్ సూట్ వేసుకుని ఉంటారు. దయచేసి గుర్తించిన వాళ్ళు ఈ నెంబర్లకు సమాచారం ఇవ్వాలని పీలేరు సీఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు తెలిపారు. . సీఐ పీలేరు 9440796744, ఎస్ ఐ,పీలేరు 9440796745.సమాచారం ఇవ్వాలని అన్నారు.

"అదృశ్యమైన వసతి గృహ బాలికలు లభ్యం"

పీలేరు పట్టణం కోటపల్లి బాలికల గురుకుల పాఠశాల నుండి అదృశ్యమైన ఐదవ తరగతి చదువుతున్న ఇద్దరు బాలికలు లభ్యమైనట్లు పీలేరు పోలీసులు తెలిపారు. దీంతో పాఠశాల పర్యవేక్షకులు పోలీసులు విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అదృశ్యమైన నాలుగు గంటల వ్యవధిలోనే వీరి ఆచూకీ కనుగొనడంలో ప్రత్యేక చొరవ చూపిన పీలేరు సీఐ మోహన్ రెడ్డి, ఎస్ఐ నరసింహుడు లకు అభినందనలు తెలిపారు.

ఖర్చులేని ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పీలేరు: మంచి అలవాట్లపై అవగాహన కలిగి వుంటే వ్యాధులు సోకని వ్యక్తి జీవనం సమాజంలో సాధ్య మని, హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య అన్నారు. శుక్రవారం పి.హెచ్.సి.తలుపుల ప్రధాన వైద్యాధికారి రమేష్ రెడ్డి ఆదేశాలపై, బొడుమల్లువారిపల్లె పరిసర ప్రాంతాల్లో ఇటుకల తయారు చేయు కూలీలకు పలు ఆరోగ్య సమస్యలపై తలుపుల ఆరోగ్య బృందం అవగాహన కల్పించారు. స్థలమార్పిడి జీవన విధా నంలో భాగంగా పిల్లలు, పెద్దలు అసౌకర్యాల మధ్య జీవిస్తున్న కూలీలు అనేక జాగ్రత్తలు వహించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ ఆదిలక్ష్మి, ఏఎన్ఎం రేణుక ,సి హెచ్ ఓ/యం యాల్ హెచ్ పి. రాజేశ్వరి, రెడ్డమ్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అతిథి భోజనం

విశాలాంధ్ర-గాలివీడు: మండలకేంద్రంలోని కస్తూరిభా పాఠశాల లో కీ.శే.మిట్టపల్లి పక్కీరారెడ్డి శత జయంతి ఉత్సవాల ను పురస్క రిం చుకు ని విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు చేసి నట్లు వారి కుటుంబ సభ్యు లు తెలిపారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వైస్ ఎంపీపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి మాట్లాడు తూ ప్రాథమిక వ్యవసా య పరిపాలక సంఘం అధ్యక్షులుగా పనిచేసి నిత్యం ప్రజాసేవకై పాటుపడి న మహోన్నత వ్యక్తి పక్కీరారెడ్డి అని ఆయన సేవలను కొనియాడారు. దాతలు ముందుకొచ్చి పేద పిల్లలను దృష్టిలో పెట్టుకుని ఇలాంటి అతిథి భోజనాలు ఏర్పాటు చేస్తే విద్యార్థుల కు ఉపయోగ కరంగా ఉంటుందన్నారు.ఈకార్యక్రమంలో కుటుంబ సభ్యులు సింగిల్ విండో అధ్యక్షులు మిట్టపల్లి వేదమూర్తి రెడ్డి,గోపిరెడ్డి, వైస్సార్సీపీ నాయకులు సుబ్బారెడ్డి,ఆదినారాయణ రెడ్డి,కృష్ణారెడ్డి,బండి పరశురాం,గంగాధర్ నాయుడు,వినోద్ నాయుడు, సూర్యనారాయణ, వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

యానిమేటర్ల సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్తా



విశాలాంధ్ర - రైల్వేకోడూరు : వెలుగు పరిధిలో పని చేస్తున్న యాని మెటర్ల సమ స్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి పరిష్కరి స్తాం అని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కొర ముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యాలయం లో యానిమేటర్లు ఎమ్మెల్యే కి వినతి పత్రం సమర్పించారు.ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని కోరారు. సచివాలయ పనులు మెమే చేస్తున్నా మని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ప్రస్తుతం ఇస్తున్న వేతనాలు సరిపోవడం లేదు పెంచి ఇవ్వాలని కోరారు.మా వేతనాలు నేరుగా బ్యాంక్ ఖాతాలోకి జమ చేయాలని యానిమేటర్లు ఎమ్మెల్యే కి వినతిపత్రం సమర్పించారు.

మోటర్ బైక్‌ను ఢీ కొన్న లారీ :సాఫ్ట్ వేర్ మృతి

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండలం శెట్టిగుంట గ్రామపంచాయితీ పరిధిలోని హర్ష జ్యూస్ ఫ్యాక్టరీ సమీపంలో 716 నెంబరు గల కడప రేణిగుంట జాతీయ రహదారిపై శుక్రవారం భారీ వాహనం లారీ మోటర్ బైక్ ను ఢీ కొనడంతో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ తొండం నరేంద్ర (26) అక్కడికక్కడే మృతిచెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి.సాఫ్ట్ వేర్ ఇంజినీర్ తొండం నరేంద్ర ఎపి39 కెజి 8025 మోటర్ బైక్ మీద కంపెనీ పని మీద తిరుపతి వైపు వెళుతున్న సమయంలో తిరుపతి వైపు నుండి కడప వైపు వస్తున్న భారీ వాహనం లారీ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీ కొనడంతో సాఫ్ట్ వేర్ ఇంజినీర్ తొండం నరేంద్ర అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.ప్రమాద సంఘటన తెలుసుకున్న ఎస్ఐ-2 వెంకటేశ్వర్లు హుటాహుటీన సంఘటనా స్థలానికి వెళ్లి అన్ని కోణాలలో పరిశీలించి వివరాలు సేకరించి పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా క్రమబద్ధీకరించారు. వీరి స్వగ్రామం చియ్యవరం గ్రామపంచాయతీలోని గురుమూర్తిపల్లి, కుటుంబ యజమాని తండ్రి తొండం హరినారాయణ గతంలో గుండే పోటుతో మరణించారు. కోడూరు టౌన్ లోని సాయి డిగ్రీ కళాశాల సమీపంలోని సాయినగర్ లో స్థిరపడ్డారు. వీరి సంతానం పెద్దబ్బాయి వంశీకృష్ణ ,చిన్నబ్బాయి నరేంద్ర, ఒక కుమార్తె ఉన్నారు. కుమార్తెను ఆర్ఐ ఫణికృష్ణ ఇచ్చి వివాహం చేశారు. అన్నదమ్ములకు ఇంకా వివాహం కాలేదు. కుటుంబ పోషణ భారం తల్లి లక్ష్మీదేవి మీద పడడంతో ఆమె బ్రతుకు తెరువు కోసం గల్ఫ్ వెళ్లి అక్కడ కష్టపడి శ్రమటోడ్చి సంపాదించిన డబ్బుతో పిల్లలను బాగా చదివించింది. చిన్న కొడుకు నరేంద్ర మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించింది. సాయిడిగ్రీ కళాశాల సమీపంలో నివాసం ఉంటున్న ప్రాంతంలో మరియు స్వగ్రామం గురుమూర్తిపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. నరేంద్ర మృతితో సాఫ్ట్ వేర్ ఇంజినీర్‌లలో, స్నేహితులలో, బంధువులలో విషాదఛాయలు అలుముకున్నాయి.

నిమ్నజాతి కులాలకు సంబంధించిన భూములు అగ్రవర్ణాలు ఆక్రమించుకున్నారు

ప్రజా సంఘ నాయకులు తాహసిల్దార్ కు వినతి

విశాలాంధ్ర-పీలేరు:- పీలేరు మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలోని భూములను నిమ్న జాతి కులాలకు సంబంధించినవి అని అగ్రవర్ణాల వారు దీనిని ఆక్రమించుకున్నారని మాల మహానాడు సంఘ నాయకులు మరియు ప్రజా సంఘాల నాయకులు టీఎం ధరణి కుమార్ సుభాష్ స్థానిక తాహసిల్దార్ కు విన్నవించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1954 సంవత్సరంలో తాటి గుంట గంగడు పేరిట సర్వే నెంబర్ 738లో1.70 సెంట్లు, మరియు సర్వేనెంబర్ 739లో 1.0 సెంట్లు 581లో 1.85 సెంట్లు మొత్తం 4.60 సెంట్లు నిమ్న జాతి కింద పట్టా మంజూరు చేశారని తెలిపారు అప్పటినుండి ఆ భూములను వారి ఆధీనంలో అనుభవంలో ఉన్నదని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన కొందరు అగ్రవర్ణాలు భూములను ఆక్రమించుకున్నారని ఆరోపించారు అగ్రవర్ణాల నుండి నిమ్న జాతులకు భూమిని అప్పగించాలని లేనిపక్షంలో నియోజకవర్గ,జిల్లా రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడుతామని వారు తెలిపారు.

దళిత గిరిజన రైతులనుఇబ్బంది పెడుతున్న బ్యాంక్ మేనేజర్

బాస్ -ఆరోపణ

విశాలాంధ్ర-పీలేరు:-కలకడ మండలంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం తహసిల్దార్ ప్రదీప్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ అంబేద్కర్ సేన జిల్లా కో కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంక్ లో రైతులు క్రాప్ లోన్ తీసుకొని సంవత్సరం తర్వాత క్రాప్ లోన్ రెన్యువల్ చేయాలని రైతులు బ్యాంకు కు వెళితే సదరు బ్యాంకు మేనేజర్ సిబ్బంది వడ్డీ కట్టించుకోకుండా తీసుకున్న లోన్ తో సహా వడ్డీ కట్టాలని దళిత గిరిజన రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ ఒక దళారిని ఆంధ్ర బ్యాంక్ వారు పెట్టుకున్నారు. ఎవరైతే క్రాప్ లోన్ రెన్యువల్ చేయాలని రైతు లు వస్తారో వారిని ఆ దళారీ దగ్గరికి పంపించి అతను మీ లోన్ రెన్యువల్ కయ్యే డబ్బు ఇస్తా డు, అతని కలవండని చెప్పి ఆ దళారిని రైతులు కలిసిన తర్వాత లోన్ రెన్యువల్ చేసి అతనికి 6వేల రూపాయలు ఇవ్వాలని బ్యాంక్ సిబ్బంది చెప్పడం బాధాకర విషయమని వీరు ఆవేదన వ్యక్తపరిచారు. దాంతో బ్యాంక్ మేనేజర్ ఆ దళారుని ఇంకనుంచి బ్యాంకులో రానివ్వనని హామీ ఇచ్చాడు. అదేవిధంగా మండల పరిధిలో భూ పంపిణీ లో రెండు పంచాయతీల్లో 11 మందిని ఎంపిక చేయడం చాలా బాధాకర విషయం అని, మండల పరిధిలోని ఎంతోమంది దళిత, గిరిజన ప్రజలు సెంట్ భూమి లేక ఇబ్బందులు పడుతుంటే రెవెన్యూ అధికారులకు సెంట్ భూమి లేని నిరుపేదలు కనిపించరా అని ప్రశ్నించారు. దీనిపై ఎంపీపీ శ్రీదేవి స్పందించి మండలంలో ఎవరికైతే భూమి లేకుండా ఉంటారో వారి పేర్లు తాసిల్దారుకి ఇవ్వండి ప్రపోజల్ చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా మండల పరిధిలో అంబేద్కర్ విగ్రహానికి మరియు అంబేద్కర్ భవనానికి స్థలం కేటాయించాలని వీరు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి, మండల పలు శాఖల ప్రభుత్వ అధికారులు, పలు ప్రజా సంఘ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు కెనరా విద్యా జ్యోతి చెక్కులు అందజేత

విశాలాంధ్ర -సుండుపల్లె : అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ఉన్నత పాఠశాలలో కెనరా బ్యాంక్ సౌజన్యంతో విద్యార్థినులకు కెనరా విద్యా జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా సుండుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 తరగతి విద్యార్థినుల నుంచి పదవ తరగతి విద్యార్థినిల వరకు ఈ ప్రోత్సాహక బహుమతిని అందజేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి జయన్న తెలియజేశారు. వీరిలో ఆరవ తరగతి నుంచి మౌనికకు 2500,ఏడవ తరగతి నుంచి రాణి కి 2500,ఎనిమిదవ తరగతి నుంచి జేస్టాకు 5000 రూపాయలు 9వ తరగతి కౌసల్యాకు 5000 రూపాయలు పదవ తరగతి మహేశ్వరికి 5000 రూపాయలు చెక్కులు వారి తల్లిదండ్రులకు అందించినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బండమీద రమేష్ నాయుడుకి రసాయన శాస్త్రంలో వై.వి.యూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగివేమన విశ్వవిద్యాలయం కెమిస్ట్రీ డిపార్ట్మెంట్ పరిశోధకులు బండమీద రమేష్ నాయుడుకి విశ్వవిద్యాలయం డాక్టరేట్ ను ప్రకటించింది. రసాయన శాస్త్ర శాఖ సహ ఆచార్యులు డా. కట్టా వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో "డెవలప్మెంట్ ఆఫ్ సస్టైనబుల్ మెతడాలజీస్ టు ఆక్సెస్ ఇమైన్స్, హెటిరో సైక్లిక్స్, బైఅరైల్స్, కార్బోమేట్స్, అండ్ ఫ్యాటీ ఆసిడ్ ఎస్టర్స్" అనే అంశముపైన పరిశోధన చేసి రూపొందించిన సిద్ధాంత గ్రంథాన్ని రమేష్ నాయుడు విశ్వ విద్యాలయ పరీక్షల విభాగానికి సమర్పించారు. వైవియు ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మార్గదర్శకం మేరకు నియమితులైన నిపుణుల బృందం, పరిశోధకుడు రమేష్ నాయుడు రూపొందించిన పరిశోధన గ్రంథం అధ్యయనం చేసి డాక్టరేట్ అర్హత ఉందంటూ ధృవీకరించారు. ఈ మేరకు డాక్టరేట్ ప్రొసీడింగ్స్ ను వై.వి.యు పరీక్షల నిర్వహణాధికారి ఆచార్య నల్లపురెడ్డి ఈశ్వర్ రెడ్డి జారీ చేశారు. రమేష్ నాయుడు పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులలో పరిశోధన పత్రాలు సమర్పించారు మరియు ఇతని పరిశోధనలు (24)ఇంటర్నేషనల్ జర్నల్స్ లో ప్రచురితమయ్యాయి. రసాయన శాస్త్ర విభాగములో డాక్టరేట్ అందుకున్న రమేష్ నాయుడుని ఉపకులపతి ఆచార్య చింత సుధాకర్, కుల సచివులు ఆచార్య వై.పి. వెంకట సుబ్బయ్య, ప్రధానాచార్యులు ఎస్.రఘునాథరెడ్డి, ఉప ప్రధానాచార్యులు ప్రొఫెసర్ టి.శ్రీనివాస్, డిపార్ట్మెంట్ ఆఫ్ కెమిస్ట్రీ ఆచార్యులు, అధ్యాపకులు, స్కాలర్లు, విద్యార్థులు, స్నేహితులు మరియు బంధు మిత్రులు అభినందించారు.

టి. చదిపిరాళ్ల గ్రామంలో పంట పొలంబడి

విశాలాంధ్ర-కమలాపురం : మండలం పరిధిలోని టి. చదిపిరాళ్ల గ్రామంలో వరి పంట పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాట్లు వేసే సమయం లో నారు కొనలు తుంచి నాటాలని వివరించారు.దీని ద్వారా వరి లో కాండం తొలుచు పురుగు ను గుడ్డు దశ లోనే నివారించవచ్చు అని తెలిపారు.వరి లో తప్పని సరిగా కాలిబాటలు 2మీటర్లకి గాను 20 సిఎం వదులుకొని కాలిబాటలు తీసి సుడిదోమ పురుగు ను నివారించవచ్చు అని తెలిపారు. వరి నాట్లు నాటిన రెండు వారాలు తరువాత కార్బో ఫ్యూరాన్ 3జి లేదా కార్టప్ హైడ్రో క్లోరైడ్ 4జి గుళికలు తప్పని సరిగా వాడాలి లని తెలిపారు.తద్వారా కాండం తొలుచు పురుగు,ఉల్లి కొడు, ఆకుముడత పురుగులను నివారించవచ్చు అని తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి సరస్వతి మాట్లాడుతూ రైతులు ఎరువుల యాజమాన్యాన్ని చేపట్టాలని కాంప్లెక్స్ ఎరువులను ఎట్టి పరిస్థితుల్లో కూడా పైపాటుగా వినియోగించ రాదు అని తెలిపారు. యూరియా ను మూడు విడతలుగా పంటకి వేసుకోవాలని సూచించారు. భాస్వరం, ఎరువులను నాట్లు సమయం లో మొత్తం వేసుకోవాలని సూచించారు. పొటాష్ ఎరువులను నాట్లు సమయం లో మరియు వరి పొట్ట దశ లో వేసుకోవాలి అని తెలిపారు.పొలంబడి లో చదరపు మీటరుకు 33 మొక్కలు నాటుకోవలనివివరించారు. మిత్ర పురుగులను మరియు శత్రు పురుగులు వాటి నిష్పత్తి ఆధారంగా సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వారు సాగు చేస్తున్న పంటలకు తప్పని సరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, వీఏఏలు మమత, వెంకట కృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

ముందుగా డైలీ వేజెస్ ...ఆతర్వాత ఆప్కాస్..

అడ్డదారిలో ఆప్కాస్ ఉద్యోగాలు

హెచ్‌డియస్ చైర్మన్ అనుమతి బేఖాతర్... ఆమ్యామ్యాలపై ఆరోపణలు

విశాలాంధ్ర-కడప : నిబంధనలు అవసరం లేదు, ఆసుపత్రి డెవలప్మెంట్ సర్వీసెస్ (హెచ్‌డిఎస్) చైర్మన్ అనుమతులు పట్టించుకోరు. అక్కడ వారు అనుకుంటే ఉద్యోగాలు ఇప్పిచ్చేస్తారు. కడప ప్రభుత్వ మెడికల్ కళాశాల రిమ్స్ లో ఇటీవల నాలుగు ఆప్కాస్ పోస్టులపై ఇలాంటి ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి .రిమ్స్ మెడికల్ కళాశాలలో పనిచేసే సీనియర్ ఉద్యోగులు కొందరు కొత్తగా ఆ నలుగురికి అక్కడ పోస్టులు ఇవ్వడం ద్వారా సీనియర్ లు గా ఉన్నవారికి ఆ పోస్టుల్లో అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మెడికల్ కళాశాల రిమ్స్ లో నలుగురు డైలీవేజెస్ ఉద్యోగులకు ఆప్కాస్ ఉద్యోగులుగా నియమించేందుకు రంగం సిద్ధం కావడం వెనుక ఆమ్యామ్యాల ఆరోపణలు అయిందని ఆరోపణలు విన వస్తున్నాయి.

ముందుగా డైలీ వేజెస్ ఆతర్వాత .. ఆప్కాస్

రిమ్స్ మెడికల్ కళాశాలలో ఇటీవల నలుగురికి ఆప్కాస్ లో ఉద్యోగాలు ఇచ్చేందుకు రంగం చేయడం వెనుక ఆరోపణలు వినిపిస్తున్నాయి .ఆ నలుగురిని హెచ్ డి యస్ చైర్మన్ అయిన కలెక్టర్ అనుమతులు లేకుండా తీసుకోవడం జరిగిందని, వారిని డైలీ వేజెస్ కింద తీసుకొని ఇప్పుడు ఆప్కాస్ లో ఉద్యోగాలు కల్పిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. డైలీ వేజెస్ గా తీసుకోవాలన్నా కూడా హెచ్ డియస్ చైర్మన్ అనుమతి తీసుకోవాలి. అవేమీ లేకుండా వారిని డైలీవేజెస్ గా నియమించి మెడికల్ కాలేజీ విద్యార్థుల హాస్టల్ నిధులు నుంచి వారికి ఇంత వరకూ జీతాలు చెల్లిస్తూ వస్తున్నట్లు సమాచారం. అది కూడా మొదట్లో రూ,6000 తో చేర్చుకుని, ఆ తర్వాత వినతులమేరకు పదివేల కు పెంచి అక్కడి నుండి 18 వేల రూపాయలు పెంచారని తెలుస్తుంది. అయితే వారిని డైలీ వేజెస్ గా నియమించుకోవడంలోనే కాదు వారి జీవితాలు పెంచే విషయంలో కూడా హెచ్ డి యస్ చైర్మన్ నుంచి ఎలాంటిఆదేశాలు లేవని సమాచారం. ఇలా పనిచేస్తున్న వీరు తమను ఆప్కాస్ లోకి తీసుకోవాలని అధికారులకు విన్నవించడం లాంటివి చేస్తూ వచ్చారు. దీంతో మెడికల్ కళాశాల రిమ్స్ ప్రిన్సిపల్, డీడీలు వారిని ఆప్కాస్ లో చేర్చేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టారని తెలుస్తుంది .నిబంధన ప్రకారం ఆప్కాస్ ఉద్యోగాలు అంటే నోటీఫికేషన్ ద్వారా నియమించాల్సి ఉంది. అయితే అదేమీ లేకుండా అధికారులు ఈ నలుగురు డైలీ వేజెస్ సిబ్బందికి ఉద్యోగాలు ఇప్పించేందుకు విజయవాడ స్థాయిలో ప్రయత్నం చేసి దాదాపు వారికి నియామకాలు సిద్ధం చేసినట్లు మెడికల్ కళాశాలలో పలువురు చెప్పుకుంటున్నారు. పోస్టులు ఒకరికి కంప్యూటర్ ఆపరేటర్, మరొకరికి అటెండర్ పోస్టు, మరొకరికి వాచ్ మెన్ పోస్టు ఇలా ఎవరి ఏ పోస్టులో కూడా చెబుతున్నట్లు సమాచారం. ఇదే జరిగితే వీరి కన్నా ముందే ఆప్కాస్ లో అంతకన్నా దిగువ పోస్టుల్లో ఉంటే వారికి ఈ పోస్టుల్లో ప్రమోషన్ వచ్చేందుకు అవకాశం ఉండదు.దీంతో ఆప్కాస్ లో పనిచేసే సీనియర్ ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరి వీరికి ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నాలైనా హెచ్ డియస్ చైర్మన్ అనుమతి ఉంది లేదా అన్నది కూడా స్పష్టంగా తెలియడంలేదు. మరి వీరికి ఉద్యోగాలు ఇప్పించే ప్రయత్నాల వెనక వస్తున్న ఆరోపణలపై హెచ్ డి యస్ చైర్మన్ గా ఉన్న కలెక్టర్ దృష్టి పెడతారేమో చూడాలి.

పేదల భూములపై పెద్దల కన్ను - 28 సంవత్సరాలుగా సాగుకు మోకాళ్ళడ్డు

హద్దు రాళ్ళను ధ్వంసం చేసిన వైనం - సాగు భూమిలో దళితుల నిరసన: డీఎస్పీకి ఫిర్యాదు

విశాలాంధ్ర-రాజంపేట : నిరుపేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుపేదలకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన భూములపై పెద్దల కన్ను పడింది. దీంతో గత 28 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నుంచి పట్టాలు పొందినప్పటికీ నేటికీ వారికి కేటాయించిన భూములలో సాగు చేసుకునేందుకు వీలు లేక తమకు న్యాయం చేయాలంటూ అధికారులు చుట్టూ లబ్ధిదారులు ప్రదక్షిణ చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. మండల పరిధిలోని ఊటుకూరు, కొండ్లో పల్లి సమీపంలో 1995 లో 1362 సర్వే నెంబర్ లో ఒక్కొక్కరికి 60 సెంట్లు చొప్పున 67 మందికి ప్రభుత్వం పట్టాలందజేసింది. ఐతే, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ భూమి తనదేనంటూ కోర్టుకు వెళ్లడంతో హై కోర్టు స్టేటస్ కో ఆర్డర్ ఇచ్చి లబ్ధిదారులను యధావిధిగా కొనసాగించుకోవాలని ఆదేశాలు ఇచ్చినట్లు బాధితులు తెలుపుతున్నారు. అయినా తమకు కేటాయించిన భూములలో సాగు కోసం పనులు ప్రారంభించిన ప్రతిసారి ఎవరొకరు వచ్చి అడ్డుపడుతున్నారని, ప్రభుత్వం తమకు మంజూరు చేసిన భూములలో సాగు చేసుకునేందుకు అనుమతి నివ్వాలంటూ తాము పలుమార్లు తహసిల్దార్, ఆర్డీవో కార్యాలయాలు చుట్టూ తిరిగి వినతి పత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ను కూడా కలిసి తమ సమస్యను విన్నవించుకోవడం జరిగిందని, అయినప్పటికీ తమకు న్యాయం చేసిన అధికారి లేరని ఆవేదన చెందారు. గ్రామంలో పెద్దలుగా చలామణి అవుతున్న కొందరు తమ భూములను ఆక్రమించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కొందరు లబ్ధిదారుల వద్ద బెదిరింపులకు పాల్పడి చౌకగా భూములు లాగేసుకున్నారని, మిగిలిన భూములు కూడా ఆక్రమించుకునేందుకు దౌర్జన్యాలకు దిగుతున్నారని ఆరోపించారు. ఇటీవల తమ భూముల్లో బోరు వేసుకొని మామిడి పంట సాగు చేస్తున్నామని., ఐతే ఊటుకూరు గ్రామానికి చెందిన గణేష్ రాజు, సతీష్ రాజు, లక్ష్మీకర్ రెడ్డి, బాల అనేవారు గురువారం రాత్రి జె.సి.బి, డోజర్లతో తమ పొలాల్లోకి అక్రమంగా ప్రవేశించి హద్దు రాళ్లను ధ్వంసం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారు. తమకు జరిగిన అన్యాయంపై బాధిత రైతులు శుక్రవారం తమ పొలాలు వద్ద కూర్చుని నిరసన తెలిపారు. అధికారులు ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు. అనంతరం డిఎస్పి చైతన్యకు దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరుతూ ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో పల్లపు సుబ్బరాయుడు, రామయ్య, బట్టల కృష్ణయ్య, వెంకటయ్య, నంద్యాల జయరామయ్య, బలరామయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శించే అర్హత టిడిపి నాయకులకు లేదు

వైకాపా సీనియర్ నాయకుడు నల్లగొండు వెంకట సుబ్బారెడ్డి , జెసిఎస్ కన్వీనర్ దున్నుతల రఘురాం రెడ్డి

విశాలాంధ్ర-ఒంటిమిట్ట : రాజంపేట ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి బంగారు లాంటి మనిషి మంచి మనసున్న మనిషి అని ఇలాంటి నాయకుడు మనకు రాజంపేట ఎమ్మెల్యే కావడం మన అదృష్టమని ఇలాంటి ఎమ్మెల్యేను విమర్శించే అర్హత టీడీపీ నాయకులకు లేదని మండల వైకాపా సీనియర్ నాయకులు నల్లగొండు వెంకటసుబ్బారెడ్డి, జేసిఎస్ కన్వీనర్ దున్నూతల రఘురాంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలో స్థానిక ఎంపీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తూ ప్రజల మన్ననను పొందినాడు.. రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజల గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జునరెడ్డి విమర్శించే స్థాయి టిడిపి నాయకులకు లేదు. రాజంపేట నియోజవర్గంలో కరోనా సమయంలో పేద ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసి మృతి చెందిన ప్రతి కుటుంబానికి పతి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కుండపోత వర్షాలతో రాజంపేట పరిధిలోని అన్నమయ్య డ్యాము కట్ట తెగిపోయి సుమారు వందలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఆ కుటుంబాలకు పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తూ చనిపోయిన వారికి లక్ష రూపాయలు అందజేసిన దానకర్ణుడు ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు తన సొంత నిధులతో చేస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్యే మేడా వెంకట మల్లికార్జున్ రెడ్డి ని ఓడించే దమ్ము ధైర్యం టీడీపీ నాయకులకు ఎప్పటికీ ఉండబోదు. రాబోయే ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో తిరిగి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయం. ఈ కార్యక్రమంలో రాచగుడి పల్లి సీనియర్ నాయకులు గురుమోహన్ రాజు, సర్పంచ్ ప్రతినిధి మహబూబ్ బాషా, మండల సోషల్ మీడియా కన్వీనర్ వినోద్ కుమార్ రెడ్డి,మంటపం పల్లి ఎంపీటీసీ సుంకేసుల బాషా, కొత్త మాధవరం సర్పంచి పన్నీర్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

రెండో వార్డు పోలింగ్ కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :లక్కిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లోని రెండో వార్డు పోలింగ్ ఉప ఎన్నికల సందర్భంగా నేడు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో రెండో వార్డుకు సంబంధించి పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి చక్రి నాయక్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని రెండు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు లెక్కింపు జరుగుతుందని ఐదు గంటలకు ఫలితాలు వెలుపడతాయని ఆయన తెలిపారు .పోలింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు .సిఐ వరప్రసాద్ ఆధ్వర్యంలో డీఎస్పీ సిఐ నలుగురు ఎస్సైలు 36 మంది పోలీసులు 10 స్పెషల్ డిపార్ట్మెంట్ పోలీసులు అందుబాటులో ఉన్నారని సిఐ తెలిపారు. ఏది ఏమైనా ఉప ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహిస్తామని ఓటరు తమ ఓటు హక్కు ప్రశాంతంగా వినియోగించుకోవచ్చని తెలిపారు.

ప్రజల తాగునీటి కష్టాలు కనిపించవా:సిపిఐ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి :కాకులరం గ్రామ పరిధిలోని కొత్త రాచపల్లి తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఖాళీ బిందెలతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గత రెండు నెలలుగా దాదాపు 60 కుటుంబాలు తాగడానికి నీళ్ల కోసం అవస్థలు పడుతుంటే కనీసం అధికారులు ఎవరు పట్టించుకోలేదని అప్పటికే ఉన్న చేతిపంపు బోర్లులో గంటల తరబడి కొట్టిన బిందెడు నీళ్లు రాకపోవడం వ్యవసాయం మరి కూలి పనులు మానుకొని ఎప్పుడు నీళ్లు వస్తాయి వ్యవసాయ బోర్లు దగ్గర ముసలి వాళ్లు ఆడవాళ్లు ఎదురు చూడాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వారి యొక్క తాగునీటి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అభినందనీయం

వైస్ ఎంపిపీ యదుభూషన్ రెడ్డి

విశాలాంధ్ర-గాలివీడు:గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యసేవలు అందివ్వడం అంభినందనీయమని వైస్ ఎంపిపీ మిట్టపల్లి యదుభూషన్ రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం మండలకేంద్రంలో అమీన్ డిజిటల్ ఎక్స్ రే సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేదలు మెరుగైన వైద్యసేవలు పొందాలంటే సుదూర ప్రాంతాలకు వెళ్ళాల్సి పని లేకుండా నిత్యం పల్లెప్రజలకు అందుబాటులో వుండేలా ఎక్స్ రే సెంటర్ ను ప్రారంభించడం అభినందనీయమన్నారు.అంతేగాక సమాజ సేవా కార్యక్రమాల్లో కూడా ఎప్పుడూ ముందుండే అమీన్ మెడికల్స్ వారి సేవలను అభినందించారు.ఈకార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు ఆవుల నాగభూషణ రెడ్డి,మండల మైనారిటీ నాయకులు ఎస్.ఖాదర్ మొహిద్దీన్,తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో రీ సర్వే పకడ్బందీగా చేయాలి

: స్పెషలాఫీసర్ సుబ్బారావు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట మున్సిపాలిటీలో జరుగుతున్న రీసర్వేని విలేజ్ రెవెన్యూ అధికారులు, టౌన్ ప్లానింగ్ సెక్రటరీలు పకడ్బందీగా నిర్వహించాలని స్పెషలాఫీసర్ సుబ్బారావు సూచించారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సభా భవనంలో రీ సర్వే పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం రీ సర్వే పురోగతిపై వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్, ప్లానింగ్ సెక్రటరీలకు సూచనలు చేశారు.

రామాంజులు మాదిగ మృతి ఎమ్మార్పీఎస్ కు తీరని లోటు

అన్నమయ్య జిల్లా ఎం.ఆర్.పి.ఎస్, ఎం ఎస్ పి ఇన్చార్జ్ కే.ఎస్ రాజు మాదిగ

విశాలాంధ్ర-పీలేరు:-ఎం ఆర్ పి ఎస్ పీలేరు మాజీ మండల అధ్యక్షులు రామాంజులు మాదిగ మృతి ఎమ్మార్పీఎస్ కు తీరని లోటని అన్నమయ్య జిల్లా ఎంఆర్పిఎస్ , ఎం ఎస్ పి ఇన్చార్జ్ కే ఎస్ రాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు పీలేరు మండలం బోడమల్లి వారి పల్లి గాండ్లపల్లి లో రామానుజులు మృతదేహానికి కే ఎస్ రాజు మాదిగ, చిత్తూరు ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దుడ్డు రామకృష్ణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మీ కుటుంబ సభ్యులకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రామంజులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ తిరుపతి రుయా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు గాండ్లపల్లి లోని స్వగ్రామంలో కన్నీటి వీడ్కోలు మధ్య శుక్రవారం అంత్యక్రియలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో రామాంజులు కుటుంబ సభ్యులు లక్ష్మీ వరప్రసాద్, బంధుమిత్రులతో పాటు ఎం ఆర్ పి ఎస్ సీనియర్ నాయకులు కె.వి పల్లి మండలం ఇంచార్జ్ గండికోట వెంకటేష్, పీలేరు యువసేన అధ్యక్షులు ముస్టూరి విశ్వనాథ, గండికోట హుస్సేనయ్య, చరణ్, రామస్వామి,సుబ్బరాజా, చంద్రయ్య, రెడ్డప్ప ఎం ఆర్ పి ఎస్ ఎం ఎస్ పి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పరుగు పందెంలో పీలేరు చిన్నోడు రేసు'గుర్రం సిద్ధార్థ'

విశాలాంధ్ర-పీలేరు: తల్లిదండ్రులు ఎప్పుడు తమ కుమారులు వారి ఇంటి పేరును నిలబెట్టాలని కోరుకుంటారు. అలాంటిది 'గుఱ్ఱం ' తన ఇంటిపేరు అయిన సిద్ధార్థ పీలేరు మండలం, దొడ్డిపల్లి పంచాయతీకి చెందినవాడు. ప్రస్తుతం మదనపల్లి జవహర్ నవోదయా విద్యాలయంలో 11వ తరగతి ఎంపీసీ గ్రూపు చదువుతున్నాడు. నవోదయ విద్యాలయ సమితి దక్షిణ భారత స్థాయిలో ఇటీవల జరిగిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ పోటీలలో పాల్గొని 100 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెంలో ప్రథమ స్థానంలో సాధించాడు. ఆగస్టు నెల 24, 25, 26 తేదీలలో గుజరాత్ రాష్ట్రం నడియాడ్ లో జాతీయస్థాయిలో జరుగు పోటీలకు సిద్ధమవుతున్నాడు.ఈ సందర్భంగా గుఱ్ఱం సిద్ధార్థ మాట్లాడుతూ తాను ఇంతటి స్థాయిలో రాణిస్తున్నందుకు మొదటి కారకులు తన వ్యాయామ ఉపాధ్యాయులు జీ.సురేంద్ర రెడ్డి అని తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయులు జి.సురేంద్ర రెడ్డి శిక్షణలోనే తాను జాతీయ స్థాయి పోటీలకు శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు.గుఱ్ఱం సిద్ధార్థ పరుగు పందెంలో పాల్గొంటే పోటీదారులు వెనకాల అందనంత దూరంలో ఉంటారు. ఇలా తన ఇంటిపేరు "గుఱ్ఱం " అయినందుకు 'రేసుగుర్రం' లాగా దూసుకుపోతూ తన ఇంటి పేరుకు సార్థకత చేసినందుకు సిద్ధార్థ తల్లిదండ్రులు ఎంతో సంతోషిస్తున్నారు.గుఱ్ఱం సిద్ధార్థ తండ్రి గుఱ్ఱం నారాయణ గత 25 సంవత్సరాల నుండి దళిత ఉద్యమ నేతగా, సామాజిక కార్యకర్తగా పనిచేస్తున్నారు. తల్లి వనజాక్షి ప్రథమ చికిత్స కేంద్రం నిర్వహిస్తున్నారు.

శనేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట పట్టణ కేంద్రంలోని పోలి చెరువు గట్టుపై వెలసిన శనేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం అప్పజోడు విజయ స్వామి ఆధ్వర్యంలో శ్రీ నర్మదా బాణలింగము మరియు పార్వతి దేవి దేవతల ప్రతిష్టలు చేసి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఆలయంలో తొమ్మిది రోజులు ప్రతిష్ఠ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆరవ రోజు ప్రత్యేక పూజల్లో భాగంగా రుద్రాభిషేకం, సప్త సిద్ధి, పారాయణం, దీక్ష హెూమం, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సరసా రవికుమార్ స్వామి, బందాత్మకూరు శివకుమార్, స్వామి యశ్వంత్ స్వామి,దత్తాత్రేయ స్వామి, ప్రకాష్ నారాయణ శాస్త్రి, సాయి నందు శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - కడప : స్థానిక ఎర్రముక్కపల్లి లోని జార్జి రెడ్డి వీధిలో ఏర్పాటుచేసిన ప్రైమ్ ఆస్పత్రిలో శుక్రవారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరం ప్రముఖ మెడికల్ క్రిటికల్ కేర్ విభాగం మరియు షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ బి ప్రతాప్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుండి ఒంటిగంట వరకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రైమ్ హాస్పిటల్ లో ఉచిత వైద్య శిబిరం డా ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 200 మందికి పైగా పేషెంట్స్ ఉచితంగా షుగర్, థైరాయిడ్ మరియు బిఎండి , పిఎఫ్‌టి పరీక్షలు చేయించుకున్నారు. డాక్టర్ బి. ప్రతాప్ వీరికి తగిన మందులు మరియు ఆరోగ్య సలహాలు ఇచ్చారు. వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించామన్నారు . హాస్పిటల్ యాజమాన్యం తెలియజేశారు.

టిడ్కో ఇళ్ల పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలికలోని ఆరవ సచివాలయం పరిధిలో గల లబ్దిదారులకు టిడ్కో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం జరిగింది. సచివాలయ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జైబున్నిసా, 11, 13 వార్డుల కౌన్సిలర్లు పెన్నా రశీద్, కోకోకోలా గౌస్ పాల్గొని గృహ లబ్దిదారులకు పట్టాలుఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సొంతింటి కల సాకారం చేసే దిశగా వైసీపీ ప్రభుత్వం చర్యలను వేగవంతం చేసిందని ఇందులో భాగంగానే పట్టాలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు.